అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి
1
సోమవారం 06 ఫిబ్రవరి 2023

## వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**నవతెలంగాణ-నల్లగొండ**

గ్రామాలలో స్వచ్ఛంద సంస్థలు నిర్వహించే ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని శ్రీ సత్య సాయి యోగ కేంద్రం అధ్యక్షులు నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం మండలంలోని అనేపర్తి గ్రామంలో శ్రీ సత్య సాయి యోగ సేవ కేంద్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ శిబిరంలో బీపీ, షుగర్, థైరాయిడ్ టెస్టులను నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఎంపీటీసీ సైదులు, వైద్యులు బీఎస్.శ్రీనివాస్, రాపోలు గణేష్, ప్రశాంత్, సత్యసాయి యోగ సిబ్బంది, శ్రీనివాస్‌రెడ్డి, రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మోడీ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**నవతెలంగాణ-పెద్దవూర**

ప్రధాని నరేంద్రమోడీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాగార్జున సాగర్ బీజేపీ ఇన్‌చార్జి కంకణాల నివేదితరెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని విశ్వనాథ్ స్పిన్నింగ్ మిల్లులో మండల కార్యవర్గ సమావేశంలో ఆమె మాట్లాడారు. మండల అధ్యక్షుడు ఏరుకొండ నరసింహ్మ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు సుంకిరెడ్డి నారాయణరెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ చలమల వెంకటరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి దినేష్ నాయక్, నాగార్జున సాగర్ నియోజకవర్గ ఎస్టీ మోర్చా అసెంబ్లీ కన్వీనర్ పాల్తీ శంకర్ నాయక్, మండల ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన ఆంజనేయులు, మండల ఉపాధ్యక్షుడు రామావత్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# దారికి తెచ్చుకునేదెలా...!

- నల్లగొండ మున్సిపాలిటీలో అసమ్మతి రాగం..
- నేడో..రేపో కలెక్టర్‌ను కలువనున్న కౌన్సిలర్లు

**నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్**



నల్లగొండ జిల్లాలో మున్సిపాలిటీల అవిశ్వాస జ్వాలలు రేగుతున్నాయి. మొన్న చండూరు.. నిన్న నందికొండను తాకిన అవిశ్వాస సెగలు నేడు నల్లగొండ మున్సిపాలిటీని తాకే అవకాశం ఉన్నట్లు సమాచారం. మూడేండ్లు ఎప్పుడు గడుస్తుందా అని ఎదురుచూసిన అసమ్మతి కౌన్సిలర్లు గత నెలలోనే మూడు సంవత్సరాలు పూర్తి కావడంతో అవిశ్వాసం నోటీసు జిల్లా కలెక్టర్‌కు అందివ్వడానికి సిద్ధమైనట్టు పలువురు కౌన్సిలర్లు పేర్కొంటున్నారు. గత మూడు సంవత్సరాలుగా పాలకవర్గ సమావేశంలో మీరేం చేశారంటే...మీరేం చేశారు? అంటూ ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకున్న వివిధ పార్టీలకు చెందిన కౌన్సిలర్లు ఒక్క తాటిపైకి వచ్చి రహస్యంగా సమావేశమైనట్టు సమాచారం.వారం రోజులుగా కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్‌లోని కొంతమంది కౌన్సిలర్లు కలిసి మూకుమ్మడిగా అవిశ్వాసం పెట్టాలని, నేడో, రేపో జిల్లా కలెక్టర్‌ను కలవనున్నారని కొందరు మున్సిపల్ సిబ్బంది చర్చించుకుంటున్నారు.దీంతో కౌన్సిలర్లను దారికి తెచ్చుకునేలా అధికార పార్టీ ముఖ్య నేతలు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నట్లు కొందరు కౌన్సిలర్లు చెబుతున్నారు.అవిశ్వాస నోటీసు ఇవ్వడానికి మూడేండ్ల కాలం ఉంది.రాష్ట్ర ప్రభుత్వం దీనిని నాలుగేండ్లకు పెంచాలంటూ గత శాసనసభ సమావేశాల్లోనే సవరణ బిల్లును ప్రతిపాదించి ఆమోదించారు. ఆ తర్వాత గవర్నర్ సంతకానికి పంపారు.రెండు, మూడు రోజుల్లో సంతకం పెట్టేస్తారని ఇలా అవిశ్వాసాల పేరిట ఎంత ప్రయత్నించినా ఫలితం ఉండదంటూ నేతలు వ్యతిరేక శిబిరాలకు చేరుతున్న కౌన్సిలర్లకు నచ్చ చెబుతున్నట్టు సమాచారం. అంతా కలిసిమెలిసి పనిచేయాలంటూ కౌన్సిలర్లకు అధికార పార్టీ నేతలు హితవు పలుకుతున్నట్లు తెలిసింది.

**అవిశ్వాసం వైపు కౌన్సిలర్లు..**

ప్రస్తుతం నల్లగొండ మున్సిపాలిటీలో చైర్మెన్, వైస్‌చైర్మెన్లు అధికార పార్టీకి చెందిన వారే ఉన్నారు. ఇంతకాలం తమతో కలిసి పని చేసిన తమ పార్టీ కౌన్సిలర్లు నేడు అవిశ్వాసం వైపు అడుగులు వేస్తున్నారు. ఈ క్రమంలోనే కౌన్సిలర్లు క్యాంపుకు వెళ్లినట్టు విశ్వసనీయ సమాచారం. రెండు, మూడు రోజుల్లో కలెక్టర్‌ను కలిసి అవిశ్వాస తీర్మానం అందజేయనున్నట్టు పలువురు కౌన్సిలర్లు పేర్కొంటున్నారు.అధికార పార్టీ నేతలు, ప్రస్తుత చైర్మెన్‌కు తలనొప్పిగా మారింది. ప్రస్తుత వైస్ చైర్మెన్ కూడా అవిశ్వాసానికి మద్దతు తెలిపే పార్టీలతో కలిసి అవిశ్వాసం దిశగా అడుగులు వేసే అవకాశం ఉన్నట్లు పలువురు కౌన్సిలర్లు పేర్కొంటున్నారు. నల్లగొండ మున్సిపాలిటీలో 48 వార్డులు ఉండగా అందులో బీఆర్ఎస్ కౌన్సిలర్లు 23 మంది ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు 18 మంది, బీజేపీ కౌన్సిలర్లు ఆరుగురు, ఎంఐఎం కౌన్సిలర్ ఒక్కరు ఉన్నారు. వార్డులలో అభివృద్ధికి నిధులు కేటాయించకపోవడం, తమకేమీ తెలియకుండానే ఎజెండాలో అంశాలను పొందుపరచడం, ఏకపక్ష నిర్ణయాలు, తదితర అంశాలే అధికార పార్టీ కౌన్సిలర్ల అసమతికి కారణమైనట్లు తెలిసింది. అవిశ్వాస తీర్మాణంలో భాగంగా కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెడితే నేనంటే.. నేనే చైర్మెన్ కావాలంటూ పలువురు కౌన్సిలర్లు పట్టుబడుతున్నట్టు తెలిసింది. అందుకు ముందు వరసలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్, 32 వ వార్డు కౌన్సిలర్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి ఉండగా మిగతా వారంతా అధికార పార్టీకి చెందిన వారే కావడం గమనార్హం. ప్రస్తుత వైస్ చైర్మెన్, బీఆర్ఎస్ 47వ వార్డ్ కౌన్సిలర్ అబ్బగోని రమేష్‌గౌడ్, బీఆర్ఎస్ 48 వార్డు కౌన్సిలర్ యామ కవిత రాణి దయాకర్, 8 వ వార్డ్ బీఆర్ఎస్ కౌన్సిలర్ పిల్లి రామరాజు యాదవ్‌లు చైర్మెన్ పదవి పోటీలో ఉన్నట్లు తెలిసింది. ప్రస్తుత బలబలాలు పరిశీలిస్తే కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు 18 మంది ఉండగా, బీజేపీ వారు ఆరుగురు ఉన్నారు. బీఆర్ఎస్ కౌన్సిలర్లు 23 మంది ఉండగా 18 మంది అవిశ్వాస తీర్మానానికి సిద్ధంగా ఉన్నారు.

**ఖర్చుపైన ఆధారం...**

డబ్బులెవరు ఎక్కువగా ఖర్చు చేస్తే వారికి తమ మద్దతును తెలపాలని కౌన్సిలర్లు సిద్ధమైనట్లు సమాచారం.ఇప్పటికే మున్సిపల్ చైర్మెన్ పదవి కోసం ఓ కౌన్సిలర్ రూ.10 లక్షల వరకు ఖర్చు చేసేందుకు ఇప్పటికే సిద్ధంగా ఉండగా మేము ఖర్చు చేస్తామంటూ చైర్మెన్ పదవి కోరే కౌన్సిలర్లు పేర్కొంటున్నట్లు సమాచారం. పదవీకాలం మరో రెండు సంవత్సరాలు మాత్రమే ఉండడంతో బీఆర్ఎస్ కౌన్సిలర్లు ఇతర పార్టీల కౌన్సిలర్లతో కలిసి అవిశ్వాసం వైపు మొగ్గు చూపుతారా...లేదంటే అధికార పార్టీ నేతలతో తలనొప్పి ఎందుకని నిశ్శబ్దంగా ఉంటారా... అధికార పార్టీ నేతలు చెబుతున్నట్లు రెండు, మూడు రోజుల్లో పదవి కాల పరిమితి మూడు నుండి నాలుగు సంవత్సరాలు పెంచుతూ ప్రవేశపెట్టిన బిల్లు ఆమోదం పొంది అవిశ్వాసాలకు చెక్ పడుతుందా అనేది వేచి చూడాల్సిందే.

## సీఐటీయూ పోరాట ఫలితమే వేతన పెంపు

**నవతెలంగాణ-పెన్‌పహాడ్**



సీఐటీయూ ఎన్నో పోరాటాల ఫలితంగా నేడు రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు ఇచ్చే కనీస వేతనం వెయ్యి రూపాయల నుండి 3 వేలకు పెంచడం హర్షించదగ్గ విషయమని ఆ సంఘం జిల్లా కమిటీ సభ్యులు రణపంగ కృష్ణ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మధ్యాహ్న భోజన కార్మికులకు కనీసం 3000 రూపాయలు ఇవ్వాలని సీఐటీయూ అనేక పోరాటాలు చేసినప్పటికీ పోయిన సంవత్సరం అసెంబ్లీలో సాక్షిగా కేసీఆర్ మూడు వేలు ఇస్తానని చెప్పిన హామీ జీవో తీసుకురావటం సీఐటీయూ పోరాటాలతోనే సాధ్యమైందన్నారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన ఏజెన్సీలు వెంకటమ్మ, ఆమని, సాయమ్మ, ఎల్లమ్మ, సునీత, ధనమ్మ, మానస, ప్రమీల, పాల్గొన్నారు.

## దేశీ కోర్సు విషయాలపై రైతులకు సూచనలు చేయాలి

- డీఏఓ రామారావునాయక్

**నవతెలంగాణ-గరిడేపల్లి**



ఉపకరణాల డీలర్లు దేశీ కోర్సులో నేర్చుకున్న విషయాలను రైతులకు తెలియజేసి వారి దిగుబడులను పెంపొందించటానికి కృషి చేయాలని సూర్యాపేట జిల్లా వ్యవసాయ అధికారి డీ.రామారావునాయక్ అన్నారు. మండల పరిధిలోని గడ్డిపల్లి గ్రామంలోని కేవీకేలో ఆదివారం నిర్వహిస్తున్న దేశీ కోర్సు చివరి తరగతికి ముఖ్య అతిథిగా హాజరై డీలర్లను ఉద్దేశించి పలు సూచనలు చేశారు. ఉపకరణాల డీలర్లు తమ దగ్గరికి వచ్చే రైతులకు అయా పంటలలో వాళుఎదురుకొంటున్న సమస్యలను గుర్తించి సరైన మందలను సిఫారసు చేసి నాణ్యమైన రసాయన ఎరువులు పురుగు మందులు అందించాలని కోరారు. గడువు దాటినా మందులను ఎట్టి పరిస్థితుల్లోనూ అమ్మకుండా న్యాయబద్ధంగా వ్యవహరించాలని సూచించారు. రసాయన ఎరువులతో పాటు సేంద్రీయ జీవన ఎరువుల వాడకపై రైతులకు అవగాహన కల్పించి తద్వారా భూ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి తోడ్పడాలని సూచించారు. దేశీ పేసిలిటేటర్‌లను శాలువా పూల మాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కేవీకే ఇన్‌చార్జి ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ బీ.లవకుమార్, సీనియర్ శాస్త్రవేత్త శంకర్‌రావు, కేవీకే శాస్త్రవేత్త ఆదర్శ్, డీలర్లు యాదగిరి, బక్కయ్య, సైదులు, వెంకన్న రాంరెడ్డి, హన్మంతరావు, నగేశ్, శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, 38 మంది డీలర్లు పాల్గొన్నారు.

## ఎన్ని విమర్శలు చేసినా నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం

- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

**నవతెలంగాణ-గరిడేపల్లి**

ఎన్ని విమర్శలు చేసినా నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ముందుకెళ్తున్నామని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని పోనుగోడు గ్రామంలో జరుగుతున్న శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి కళ్యాణ బ్రహ్మోత్సవ మహోత్సవంలో సతీసమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పొనుగోడు గ్రామ అభివృద్ధికి దాదాపు కోటి రూపాయల నిధులు మంజూరు చేశామన్నారు. అనంతరం కమిటీ వారు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మెన్ కడియం వెంకట్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ పెండెం శ్రీనివాస్ గౌడ్, సర్పంచ్ జోగు సరోజనమ్మ, ఎంపీటీసీలు వెంకట రమణ, రామ్ సైదులు, జోగు అరవింద్ రెడ్డి చామకూరి అంజి తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ విగ్రహానికి భూమిపూజ

**నవతెలంగాణ-దామరచర్ల**

మండలంలోని వాడపల్లి గ్రామంలో భరత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నూతన విగ్రహం ఏర్పాటుకు భూమి పూజ ఆదివారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, ఎన్‌బీఆర్ ఫాండేషన్ చైర్మెన్ సిద్దార్థ, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వినోద్, సీనియర్ నాయకులు పాపా నాయక్, గోపి, బీఆర్ఎస్ నాయకులు యూసుఫ్, సిద్దయ్య, బులెట్ ఆనంద్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## చీకూరి వెంకయ్య మృతి పార్టీకి తీరనిలోటు

**నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్**

చీకూరి వెంకయ్య మృతి సీపీఐ(ఎం)కి తీరని లోటని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్‌రావు, నాగారపు పాండు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని గోపాలపురం గ్రామంలో ఆయన మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. వెంకయ్య ఈ ప్రాంతంలో నిర్వహించిన పలు ప్రజా పోరాటాలలో పాల్గొన్నారని సీపీఐ(ఎం) విస్తరణలో ఆయన కృషి మరువలేనిదని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకట్‌రెడ్డి, మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్, నాయకులు రేపాకుల మురళి, వెంకటేశ్వర్లు, వెంకటనారాయణ, సిద్దెల వెంకటయ్య, చందాల బిక్షం, పిన్నపురెడ్డి వెంకటరెడ్డి, సీపీఐ(ఎం) మాజీ మండల కార్యదర్శి ముల్కలపల్లి సీతయ్య, వీరమల్లు తదితరులు పాల్గొన్నారు.

## లింగమంతుల స్వామి జాతరకు పోటెత్తిన భక్తులు

- దేవరపెట్టెతో ఊరేగింపుగా తరలివెళ్లిన భక్తజన సందోహం
- లిఖిత ఆర్కేడ్ కటకొమ్ముగూడెం రోడ్డు నుండి భారీ ప్రదర్శన
- ఎమ్మెల్యే బొల్లంకు ఘనస్వాగతం పలికిన రాజశేఖర్ దంపతులు

**నవతెలంగాణ-కోదాడరూరల్**



పట్టణంలోని అనంతగిరి రోడ్డులో చెరువు కట్టపక్కన గుట్టపై పునర్నిర్మించిన చారిత్రాత్మక లింగమంతుల స్వామి జాతరకు భక్తులు పోటెత్తారు. ఆదివారం పట్టణంలోని కటకొమ్ము గూడెంలో రోడ్డులో లిఖిత ఆర్కిడ్ నివాసం నుండి దేవర పెట్టె ఊరేగింపుకు పందిరి రాజశేఖర్ ఆధ్వర్యంలో అమ్మోరు వేషాలతో కోలాట బృందాలతో డప్పు వైద్యులతో భారీ ప్రదర్శనను నిర్వహించారు. వందలాది మందితో ఉన్న ఈ భారీ ప్రదర్శనను ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ప్రారంభించి మాట్లాడారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలతో సమాజంలో శ్రేయస్సు పెరుగుతుంది అన్నారు. లింగమంతుల ఆలయం చారిత్రాత్మక ఆలయమని పట్టణంలో ఈ ఆలయం చరిత్రలో నిలిచిపోతుందన్నారు. జాతరలు తెలంగాణ గ్రామీణ సంస్కృతికి ప్రతీకలు అన్నారు. లింగమంతుల స్వామి జాతర వేడుకలో భాగస్వామ్యమైన పందిరి రాజశేఖర్ దంపతులను అభినందించారు.విజయవాడ నుండి వచ్చిన నవదుర్గ వేషధారణలు విన్యాసాలు నృత్యాలు పట్టణ ప్రజలను ఆకర్షించాయి. పట్టణంలో ఎటు చూసినా లింగమంతుల స్వామి జాతర సందడి నెలకొని ఉంది. జాతరకు నియోజకవర్గం నలుమూలల నుండి భక్తులు పోటెత్తారు. ఎమ్మెల్యే అధ్యక్షతన జరుగుతున్న జాతర వేడుకలు భక్తులను అలరించాయి. దేవర పెట్టతో వందలాది మహిళలు గంపలతో గట్టుకి తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో వెంపటి మధుసూదన్, గరినే శ్రీధర్, తవిడిశెట్టి నాగేశ్వరరావు, పందిరి సత్యనారాయణ, పందిరి రఘు, పైడిమర్రి నారాయణరావు, ఇమ్మడి సతీష్, రాయపూడి వెంకటనారాయణ, యాతాకుల మధుబాబు, నాగబండి రంగా, శ్రీనివాస్‌యాదవ్, రాయపూడి మధు, పోలిశెట్టి బ్రహ్మం, ఓరుగంటి పాండు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ టెన్త్ క్లాస్ టాలెంట్ టెస్ట్‌ను విజయవంతం చేయండి

**నవతెలంగాణ-దామరచర్ల**



జిల్లాస్థాయి ఎస్ఎఫ్ఐ మోడల్ పదవ తరగతి టాలెంట్ టెస్ట్‌ను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కుర్ర సైదానాయక్, మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు శ్రీను కోరారు. దామరచర్లలో టాలెంట్ టెస్ట్ కరపత్రాలను ఆదివారం ఆవిష్కరించిన అనంతరం వారు మాట్లాడారు. జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్‌ను ఈ నెల 12వ తేదీన స్థానిక ప్రభుత్వ హైస్కూల్లో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ టాలెంట్ టెస్ట్ ప్రశ్న పత్రాన్ని ప్రముఖ విద్యావేత్త మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ చుక్క రామయ్య ఆధ్వర్యంలో తయారు చేయిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో దామరచర్ల మండల కార్యదర్శి వీరన్న నాయక్, తరుణ్, సుమన్, మేఘన కవిత, మంజుల, శారద కళ్యాణి, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

## నాగశేషవాహనం సమర్పణ

**నవతెలంగాణ-పెన్ పహాడ్**



మండల పరిధిలోని చీదేళ్ళ గ్రామంలో లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్యల జాతర ఆదివారం ఘనంగా ప్రారంభమవగా ఆలయానికి అదే గ్రామానికి చెంది హుజూర్ నగర్‌లో నివాసం ఉంటున్న గోళ్ళ శంకర్ రావు మల్లిక దంపతులు వారి తల్లదండ్రులు గోళ్ళ సత్యనారాయణ స్వరాజ్యలక్ష్మి జ్ఞాపకార్థం 48 వేల విలువగల నాగ శేషవాహనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రైతు సమితి మండల అధ్యక్షుడు గుర్రం అమృతరెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు కీర్తి వెంకట్రావు, ఆలయ మాజీ చైర్మన్ గొట్టిపర్తి గోపయ్య, వరికల్లు శ్రీనివాస్, సోషల్ మీడియా పందుల నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

**నవతెలంగాణ-మునగాల**

మండల పరధిలోని ముకుందాపురం వద్ద 65జాతీయ రహదారిపై ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. ఎస్ఐ లోకేష్ తెలిపిన వివరాల ప్రకారం నడిగూడెం మండలం కాగిత రామచంద్రాపురం గ్రామానికి చెందిన షేక్ అబ్దుల్ ఘని పఠాన్ షరీఫ్‌ఖాన్ ముకుందా పురంలో విత్తనాలు పురుగు మందులు కోనుగోలు చేసేందుకు బైక్ పై వస్తున్నారు. ఆ క్రమంలోనే విజయవాడ వైపు వెళ్ళుతున్న కారు వారిని వెనుక నుంచి ఢీకొనడంతో ఘని(38) అక్కడి కక్కడే మృతి చెందారు. తీవ్ర గాయాలైన షరీఫ్(35)ను ఖమ్మం వైద్యశాలకు తరలించారు. పరిస్థితి విషమంగా వుండటంతో హైదరాబాద్ తరలిస్తూవుండగా మార్గమధ్యంలో అయ న మృతి చెందారు. కారు డ్రైవర్ అతి వేగం కారణంగానే ఈ ప్రమాదం చోటుచేసుకుందని తెలిపారు. మృతుడి భార్య జరీనా పిర్యాదు మేరకు కేసును దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## చేనేత హస్తకళ ప్రదర్శన ప్రారంభం

**నవతెలంగాణ-హుజూర్‌నగర్**

పట్టణంలోని సాయి ప్రభాత్ నగర్‌లో ఉన్న సాయిబాబా కళ్యాణ మండపంలో ఆదివారం హుజూర్‌నగర్ మున్సిపల్ చైర్ పర్సన్ గెల్లి అర్చన రవి చేనేత హస్త కలల వస్తువుల ప్రదర్శనను ప్రారంభించి మాట్లాడారు. ఈనెల 16 వరకు ఇ క్కడ చేనేత వస్తువుల అమ్మకాలు జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఓరుగంటి నాగేశ్వరరావు, గాయత్రి , భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ నిర్మాణపనులకు భూమిపూజ

**నవతెలంగాణ-హుజూర్ నగర్**

పట్టణంలో 60 లక్షలు రూపాయలతో నూతనంగా నిర్మించనున్న గ్రంథాలయ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ఆదివారం భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు 100 సంవత్సరాల క్రితం నిర్మించిన గ్రంథాలయం శిథిలావస్థకు చేరడంతో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నిధులను మంజూరు చేయించి నూతన గ్రంథాల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ గ్రంథాలయ నిర్మాణం పూర్తయినట్లయితే ఎంతో మంది గ్రంథాలయ పాఠకులకు, వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే నిరుద్యోగులకు, విద్యార్థులకువారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ శాసనసభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నేటి నుంచి లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య జాతర

- ఘనంగా పురవీధుల్లో అమ్మవారి ఊరేగింపు

**పెన్‌పహాడ్:**మండల పరిధిలోని చీదెళ్ల గ్రామంలో ప్రతి ఏటా నిర్వహించే శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్యల జాతర ఆదివారం ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆలయ చైర్మెన్ మోదుగు నర్సిరెడ్డి ఆధ్వర్యంలో జాతర నిర్వహిస్తుండగా లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య విగ్రహాన్ని గ్రామంలోని పురవీధుల గుండా భాజా భజంత్రీల నడుమ ఊరేగింపు నిర్వహించారు. జాతరకు మండలంలోని వివిధ గ్రామాల నుండి చుట్టుపక్కల మండలాలలోని వివిధ గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో తరలిరానున్నారు. భక్తుల సౌకర్యార్థం అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు, ఈ జాతరలో రాష్ట్రస్థాయి కబడ్డీ, మహిళా కోలాట పోటీలు ఉత్కంఠంగా నిర్వహించనున్నట్లు నర్సిరెడ్డి తెలిపారు. కోలాటాలతో ప్రభ బండ్ల ఊరేగింపు, జబర్దస్త్ డాన్స్ బేబీ డాన్స్ వంటి సాంస్కృతిక కార్యక్రమాలతో 11 వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు, అదేవిధంగా 11వ తారీకు సాయంత్రం లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించబడుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ మాజీ చైర్మెన్లు గుర్రం అమృతారెడ్డి, గొట్టిపర్తి గోపయ్య, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు కీర్తి వెంకట్రావు, పిఎసిఎస్ మాజీ వైస్ చైర్మెన్ వరికళ్ళు శ్రీను, సోషల్ మీడియా పందుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే కూసుకుంట్ల

**నవతెలంగాణ-మర్రిగూడ**



మర్రిగూడ మండలం సరంపేట గ్రామంలోని స్తంభగిరి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలలో ఆదివారం మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించి, రథోత్సవాన్ని తిలకించారు. ఈ సందర్భంగా ఆయన తిరుగండ్లపల్లి గ్రామంలో పగడాల ముత్తు చేపడుతున్న బ్రహ్మదేవుడు ఆలయ నిర్మాణాల పనులకు కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెండు మోహన్ రెడ్డి, జెడ్పిటిసి పాశం సురేందర్ రెడ్డి, మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దంటు జగదీశ్వర్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోటకూరి శంకర్, బిఆర్ఎస్ జనరల్ సెక్రెటరీ అయితగోని వెంకటయ్య రైతుబంధు సమితి కన్వీనర్ బచ్చు రామకృష్ణ, ఎఫ్ ఎస్ సి ఎస్ చైర్మన్ బాలం నరసింహా, లెంకలపల్లి సర్పంచ్ పాక నగేష్, భీమనపల్లి ఎంపిటిసి సిలువేరు విష్ణు, సరంపేట గ్రామ శాఖ అధ్యక్షులు వర్కల వెంకటేష్, టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

- ఆదివాసీ అధికార్ మంచ్ కేంద్ర కమిటీ సభ్యులు రవి నాయక్

**నవతెలంగాణ-మిర్యాలగూడ**



మార్చి ఒకటి రెండు మూడు తేదీలలో తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర మహాసభలు మిర్యాలగూడలో నిర్వహించనున్న మహాసభలను జయప్రదం చేయాలని ఆదివాసి అధికార్ మంచ్ కేంద్ర కమిటీ సభ్యులు దీరావత్ రవి నాయక్ పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలో ప్రకాష్ నగర్‌కు సంబంధించిన తెలంగాణ గిరిజన సంఘం నూతన శాఖ మహాసభ కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన తెగల సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటాలు నిర్వహిస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ప్రకటించిన 10 శాతం రిజర్వేషన్ కోసం అనేక రాజీలేని ఉద్యమాలు నిర్వహించిందని చెప్పారు. రిజర్వేషన్లను చట్టబద్ధత కల్పించడానికి కేంద్ర ప్రభుత్వంపై భవిష్యత్తులో ఉద్యమాలు చేయాల్సి ఉందని తెలిపారు. ఉద్యమాలకు ఈ రాష్ట్ర మహాసభలు వేదిక మారబోతున్నాయని తెలిపారు. తండాల గ్రామపంచాయతీ చేయాలని చెప్పేసి మొదటి నుండి డిమాండ్ చేస్తూ అట్టి తండాల గ్రామపంచాయతీని తెలంగాణ ప్రభుత్వ ఏర్పాటు చేయడంలో తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం ఉద్యమ ప్రభావం ఎంతో ఉందని గుర్తు చేశారు. ఎంతో చారిత్రక నేపథ్యం ఉన్న తెలంగాణ గిరిజన సంఘం ఆదివాసి అధికార్ మంచ్ అనుబంధ సంఘంగా తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్ర మంలో సంఘం జిల్లా అధ్యక్షులు మూడవత్ రవి నాయక్, సీపీఐ(ఎం) టూ టౌన్ కార్యదర్శి భావండ్ల పాండు, జిల్లా కమిటీ సభ్యులు అయుబ్ ఖాన్, మాజీ కౌన్సిలర్లు దేశ రామ నాయక్, సాంబానాయక్, తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ధనావత్ బాబు నాయక్, ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ పట్టణ కార్యదర్శి జగన్ నాయక్, తెలంగాణ గిరిజన సంఘం పట్టణ అధ్యక్షులు ఆంబోతు గని, మధు, నరేష్, చింటూ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి



**నవతెలంగాణ-పాలకీడు**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేద్కర్ ఆశయ సాధన కోసం ఐక్యంగా కృషి చేస్తామని, మండల బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు కొత్త చిన్న వీరారెడ్డి స్పష్టం చేశారు. మండలంలోని అలంగాపురం గ్రామ ఆబిటేషన్ ఎస్సీ కాలనీలో అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొత్త బిక్షమ్మ , పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కే.నరసింహారావు, ఉపసర్పంచ్ కీత సత్యనారాయణ, వార్డ్ నెంబర్లు వెంకన్న, అందె రాముడు, అమరారపు పున్నమ్మ, బోర్ బూతుల రవీందర్, చిన్న సైదిరెడ్డి,బొమ్మన బోయిన సింహాద్రి, వీరబాబు, నారాయణరెడ్డి, దానేలు చిన్న సైదులు, ఆనందరావు రాము, సుదర్శన్, సుందరయ్య, నాగేష్, విజయ్, వినోదు, పెద్ద సైదులు తదితరులు పాల్గొన్నారు.



## సీఐటీయూ పోరాట ఫలితమే మధ్యాహ్న భోజన కార్మికుల వేతన పెంపు

**మాడుగులపల్లి:**సీఐటీయూ పోరాట ఫలితమే మధ్యాహ్న భోజన కార్మికుల వేతన పెంపు అని ఆ సంఘం జిల్లా నాయకులు రొండి శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలో ఉన్న జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న బోజన కార్మికుల సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మధ్యాహ్న భోజనం నెలకు రూ.1000 ఉంటే ప్రస్తుతం రూ. 3 వేలకు పెంచుతూ శనివారం జీవో అమలు చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ పరష రాములు, మధ్యాహ్న భోజన కార్మికులు రేణుక, నీలమ్మ, ఎల్లమ్మ లక్ష్మి, మార్తమ్మ, సైదమ్మ పాల్గొన్నారు.

## నిత్యావసర సరుకులు పంపిణీ

**నవతెలంగాణ-నల్లగొండ**



నల్లగొండ మండలంలోని తోరగల్ గ్రామంలో అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆర్ఎంపీ డాక్టర్ కన్నయ్య కుటుంబానికి ఆదివారం సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం గుర్రంపోడు మండలశాఖ ఆధ్వర్యంలో బియ్యం, ఇతర నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం గౌరవ సలహాదారుడు వనం యాదగిరి, గుర్రంపోడు మండల అధ్యక్షులు గారు కృష్ణచారి, కార్యదర్శి సులేమాన్, కనగల్ మండల కార్యదర్శి పగడాల దశరథ్, జిల్లా ఈసీ మెంబర్స్ కంబాల శివ లీల, జోగు మల్లికార్జున్, మండల ఉపాధ్యక్షులు బడుగుల శ్రీనివాస్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## చికెన్ సెంటర్‌ను ప్రారంభించిన కౌన్సిలర్

**నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్**



నల్లగొండ పట్టణంలోని 23 వ వార్డులో డైట్ కళాశాల ఎదురుగా ఏర్పాటు చేసిన నూతన సోనీ ఫ్రెష్ చికెన్ సెంటర్‌ను ఆదివారం వార్డ్ కౌన్సిలర్ ఎండీ.మహబూబ్ అలీ (ఇంతియాజ్) ప్రారంభించారు. షాపు యజమాని ఎండీ. ఇమ్రాన్ మాట్లాడుతూ శుభకార్యాలకు ఆర్డర్లపై నాణ్యమైన చికెన్‌ను సరసమైన ధరకు సప్లై చేయడం ప్రత్యేకత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో షాపు యజమాని సోదరులు ఎండీ.అజారుద్దీన్, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఖాళీగా ఉంటే ఖతమే..!

- మనఊరు- మన బడి ఇదేనా...?
- ఆక్రమణకు గురైన ప్రభుత్వ పాఠశాల
- మల్లవానికుంట తండాలో మూడేండ్లుగా మూతపడిన స్కూల్
- పెంట దిబ్బలు, గడ్డివాములు వేసిన ఆక్రమణ దారులు
- పట్టించుకోని అధికారులు



**నవతెలంగాణ-పెద్దవూర**

పెద్దవూర మండలంలోని నీమానాయక్ తండా పంచాయతీ పరిధిలోని మల్లవాని కుంట తండా గ్రామానికి చెందిన ప్రభుత్వ పాఠశాలను కొందరు ఆక్రమించారు. ఈ పాఠశాలను 30 ఏండ్ల క్రితం నిర్మించారు. గత మూడేళ్ల కింద వరకు ఇక్కడే తరగతులు నిర్వహించారు. లాక్ డౌన్ తరువాత కూడా ఇక్కడ ఒక ఉపాధ్యాయులు పని చేస్తూ పాఠశాల సజావుగా సాగింది. గత రెండేళ్లుగా చదువుకోవడానికి విద్యార్థులు రాకపోవడంతో పాఠశాల తాళాలకే పరిమితమయింది. దీంతో ఇదే అదునుగా చేసుకొని పాఠశాలను ఆక్రమించుకున్నారు గ్రామానికి చెందిన కొందరు. ఒకవైపు మనఊరు మనబడి కార్యక్రమంలో పాటశాలలను అభివృద్ధి పరచి, ప్రతిగ్రామంలో స్కూల్ నడిచేలా చూస్తుంటే మరో వైపు గ్రామాల్లో ఎన్నో ఏండ్లుగా ఉన్న పాఠశాలలను ఆక్రమించుకుంటున్నా సంభందింత అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శలు వస్తున్నాయి. పాఠశాల ప్రాంగణంలోనే మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ ఉంది. పాఠశాల నడవక పోవడంతో ఈ పాఠశాల స్థలం మాదేనంటూ గ్రామానికి చెందిన కొంతమంది పెంటదిబ్బలు, గడ్డివాములు వేశారు. దీంతో అక్కడ కంప చెట్లతో నిండి పోయింది. చిన్న తండా కావడంతో పెంట దిబ్బల వాసన భరించలేక పోతున్నామని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. సర్పంచ్‌ని వివరణ కోరగా వాళ్ళకీ ఎన్నిసార్లు చెప్పిన వినడం లేదని చెప్పారు. సంబంధిత అధికారులు పెంటదిబ్బలు, కంప చెట్లు తోలగించి దుర్వాసన రాకుండా చూడాలని, పాఠశాలలో పెంట దిబ్బలు పోసిన వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

**చర్యలు తీసుకుంటాం**

**బాలునాయక్(ఎంఈఓ)**



గత మూడేళ్ళుగా విద్యార్థులు రాక పోవడంతో స్కూల్ మూత పడింది. అక్కడి టీచర్లను వేరే స్కూలుకు పంపాము. ఖాళీ గావుండడంతో అక్కడ కొంత మంది దిబ్బలు, గడ్డివాములు వేశారు. వాటిని తొలగించి శుభ్రం చేస్తాం. గత ఏడాది టీచర్‌ను పంపితే పిల్లలను ఎవరు పంపలేదు. వచ్చే జూన్ నుంచి పాఠశాల టీచర్‌ను కేటాయించి తెరిచే విదంగా చర్యలు తీసుకుంటాం.

## అభివృద్ధిపనులకు శంకుస్థాపనలు

**నవతెలంగాణ-చిట్యాల**



చిట్యాల మండలంలోని నేరడ గ్రామంలో ఆదివారం 25 లక్షల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శాసనమండలి ఛైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మర్ల రాంరెడ్డి, అలివేలు, సీపీఐ(ఎం) జిల్లా నాయకులు జిట్టా నగేష్, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 9న చలో హైదరాబాద్‌ను జయప్రదం చేయండి

- ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి

**నవతెలంగాణ-నల్లగొండ**




ఇంటి స్థలాలు, ఇంటి నిర్మాణంకి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈనెల 9న నిర్వహిస్తున్న చలో హైదరాబాద్‌ను జయప్రదం చేయాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి అన్నారు. ఆదివారం ఐద్వా జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షురాలు పోలేబోయిన వరలక్ష్మి అధ్యక్షతన పట్టణంలోని దొడ్డి కొమరయ్య భవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభావతి మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుపేదలు ఇంటి స్థలాలు లేక స్థలమున్న ఇండ్లు నిర్మాణం చేసుకోలేక సతమత మవుతున్నారని, ఇరుకైన ఇండ్లలో కాలం వెల్లదీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటి స్థలాల సమస్యలపై ఐక్య ప్రజాసంఘాల ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ నిర్వహిస్తున్నామని, వేలాదిగా ప్రజలు తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల మేనిఫెస్టోలలో ఇల్లు లేని పేదలకు ఇండ్లు ఇస్తామని వాగ్దానాలు చేశారని, బడ్జెట్‌లో కేటాయింపులు చేయలేదన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రజల సొమ్మును లూటీ చేస్తుందని, పెట్టుబడుదారులకు అప్పనంగా కట్టిపెడుతుందని, పేదల సంక్షేమానికి రూపాయి ఖర్చు చేయడం లేదని విమర్శించారు. ప్రభుత్వ ఆధీనంలో వేలాది ఎకరాల భూములు ఉన్నాయని, అయినప్పటికీ చిత్తశుద్ధితో వాటిని పేదలకు అందివ్వలేదన్నారు. జిల్లా వ్యాప్తంగా ఐద్వా ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మహిళలు సమీకరించినున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షురాలు పోలేబోయిన వరలక్ష్మి, రాష్ట్ర కమిటీ సభ్యురాలు జిట్టా సరోజ, జిల్లా ఆఫీసు బేరర్స్ తుమ్మల పద్మ, భూతం అరుణ, కారంపూడి ధనలక్ష్మి జిల్లా కమిటీ సభ్యురాలు ఎండీ.సుల్తానా, గోలి వెంకటమ్మ, సైదమ్మ, నాగమణి, శాంతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ వైతాళీకులు వట్టికోట

- జిల్లా గ్రంథాలయ ఛైర్మెన్ రేగట్టె

**నవతెలంగాణ-నల్లగొండ**



తెలంగాణలో నవలా రచనలో, గ్రంథాలయ ఉద్యమంలో ఎనలేని కృషిచేసిన వట్టికోట ఆళ్వారుస్వామి తెలంగాణ వైతాళీకులుగా నిలిచిపోయారని జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మెన్ రేగట్టే మల్లిఖార్జున్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో గ్రంథాలయోద్యమానికి గ్రామాల్లో విస్తరించి గ్రంథాలయాల స్థాపనలో కీలక పాత్ర పోషించిన వట్టికోట ఆళ్వారుస్వామి సేవలు మరువలేనివని అన్నారు. ఆదివారం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన వట్టికోట ఆళ్వారుస్వామి వర్ధంతి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలోని వట్టికోట విగ్రహానికి పూలమాలవేసి నివాళు ర్పించారు. కవి , రచయిత కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి మాట్లాడుతూ గ్రంథాలయాల ద్వారా ప్రజలను చైతన్యపరచడానికి వట్టికోట చేసిన సేవలు మరువలేనివన్నారు. గ్రంథాలయోద్యమానికి వట్టికోట ఆళ్వారుస్వామి సేవలు నేటి సమాజానికి మార్గదర్శకమని అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ లైబ్రేరియన్ కట్టనాగయ్య, శ్రీనివాస్, జే. మల్లేశ్, గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణవెల్లెంల ఉదయసముద్రం ప్రాజెక్టుకు నిధులు కేటాయించండి

**నవతెలంగాణ-నార్కట్‌పల్లి**




మండల పరిధిలోని బ్రాహ్మణ వెల్లంల ఉదయసముద్రం ప్రాజెక్టుని పూర్తి చేయడానికి కావలసిన నిధులు విడుదల చేసి ప్రాజెక్టును వెంటనే పూర్తి చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా ఇన్‌చార్జి ఆదిమల్ల గోవర్దన్, నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రియదర్శిని మేడి డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలోని పోలీస్ కాంప్లెక్స్ దగ్గరబహుజన్ సమాజ్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రియదర్శిని మేడి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షను చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత రెండు నెలల క్రితం ఉదయ సముద్రం మూడు నెలల్లో పూర్తి అవుతుందని మాట్లాడిన ఎమ్మెల్యే ఇప్పటిదాకా ఆ ప్రాజెక్టు పూర్తి చేయకపోవడానికి, ఏ పని ప్రారంభించకపోవడం చూస్తే ప్రజలను మభ్య పెట్టడానికే ఇలాంటి బూటకపు వాగ్దానాలు, అదేవిధంగా మాయమాటలు చెపుతున్నారని విమర్శించారు. ఇప్పటివరకు కుడి ఎడమ కాలువలకు కావలసిన భూమిని సేకరించలేదని వెంటనే కాలువలకు కావలసిన భూములను సేకరించడానికి నిధులు కేటాయించి మార్కెట్ ధర ప్రకారం రైతులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఉపాధ్యక్షులు. గద్దపాటి రమేష్, పావిరాల నర్సింహ యాదవ్, నియోజకవర్గ కోశాధికారి దేశపాక రాజ్‌కుమార్, మండల అధ్యక్షులు చెరుకుపల్లి శాంతికుమార్, రామన్నపేట మండల అధ్యక్షులు మేడి సంతోష్, ఉపాధ్యక్షులు గుని రాజు, ప్రధాన కార్యదర్శి నకిరేకంటి నర్సింహ, కోశాధికారి గట్టు రమేష్, చిట్యాల మండల కోశాధికారి మునుగోటి సత్తయ్య, మేడి శ్రీను, గ్యార శేఖర్, మేడి వాసుదేవ్ తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ సాఫ్ట్‌బాల్ పోటీలకు పచ్చారిగడ్డ క్రీడాకారుడు

**నవతెలంగాణ-మిర్యాలగూడరూరల్**

44వ జాతీయస్థాయి సీనియర్ సాఫ్ట్ బాల్ పోటీలకు పచ్చారిగడ్డకు చెందిన చిర్ర మల్లేష్ ఎంపికయ్యారు. ఫిబ్రవరి 5 నుండి 9 వరకు ఒరిస్సా రాష్ట్రంలోని పూరి జిల్లాలో జరిగే 44వ జాతీయ స్థాయి సీనియర్ సాఫ్ట్ బాల్ పోటీలలో పాల్గొననున్నట్లు తెలంగాణ రాష్ట్ర సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కే.శోభన్ బాబు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గత నెల జనవరిలో 9వ తెలంగాణ రాష్ట్ర స్థాయి సీనియర్ పోటీలు భూపాలపల్లి జిల్లాలో పాల్గొని తనదైన ప్రతిభ చూపి మెదక్ జిల్లాలోని నర్సాపూర్‌లో జరిగిన జాతీయ జట్టు శిక్షణ శిబిరంలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి తుది జట్టుకు ఎంపికైనట్టు తెలిపారు. ఈ సందర్భంగా మల్లేష్‌ను ఇండియా కోచ్ డాక్టర్ కే.కృష్ణ, జెత్యతండా సర్పంచ్ పాశం నరసింహారెడ్డి, ఎంపీటీసీ పాశం హైమావతి, వైస్ ఎంపీపీ అమరావతి సైదులు, గ్రామ పెద్దలు తదితరులు అభినందించినట్టు పేర్కొన్నారు.

## బుద్ధ వనంలో పర్యాటకుల సందడి

**నవతెలంగాణ-నాగార్జునసాగర్**



నాగార్జునసాగర్ లోని బుద్ధ వనంలో ఆదివారం పర్యాటకుల సందడి నెలకొంది. తెలంగాణ రాష్ట్రం నుండే కాక ఇతర రాష్ట్రాల నుండి పలువురు పర్యాటకులు బుద్ధవనాన్ని సందర్శించారు.అనంతరం బుద్ధ చరిత వనం, మహస్తుపాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా పర్యాటకులు మాట్లాడుతూ బుద్ధ వనం లోని సంపూర్ణమైన బుద్ధుని జీవిత చరిత్ర తమను ఎంతగానో ఆకట్టుకుందని, బుద్ధ వనంలో మహా స్తూపంలోని ధ్యాన మందిరం ఎంతగానో ఆకట్టుకున్నాయని తెలిపారు.

## స్నేహితునికి ఆర్థికసాయం

**నవతెలంగాణ-నార్కట్‌పల్లి**



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నార్కట్ పల్లి 1988-'89 పదవ తరగతి బ్యాచ్ స్నేహితులు కలిసి తన తోటి స్నేహితుడు బుద్ధ వెంకన్న రోడ్డు ప్రమాదానికి లోనయ్యి కాళ్ళు విరిగిన స్థితిలో చాలా ఇబ్బందుల్లో ఉండడం తెలుసుకొని అందరూ కలిసి రూ.23,500 తన స్వంత గ్రామం ఏ.పి లింగోటంకు వెళ్లి ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీదేవి, రమేష్ చంద్ర, శ్రీరాములు, హజీ, వేణు, సోమనాథుడు రమేష్, బిక్షమాచారి ,అర్థం శ్రీనివాస్, ప్రసాద్, సిద్దయ్య, గాలి నరసింహ, జీ. వెంకటేశం, ఆసిఫ్ ఖాన్లు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనం కార్మికులకు వేతనాల పెంపు హర్షనీయం

**నవతెలంగాణ-చిట్యాలటౌన్**

మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు నెలవారి వేతనాన్ని మూడు వేలకు పెంచడం పట్ల సీఐటీయూ జిల్లా కార్యదర్శి నారబోయిన శ్రీనివాసులు ఆదివారం సంతోషం వ్యక్తం చేశారు. కార్మికులకు సీఐటీయూ మద్దతుగా నిలబడి అనేక సంవత్సరాలుగా పోరాటాలు కొనసాగించదని పేర్కొన్నారు. దీని ఫలితంగానే మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు లబ్ధి చేకూరిందని తెలిపారు. కేంద్రం ఇచ్చే వాటాను కూడా పెంచాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

## ఆర్థికసాయం

**నవతెలంగాణ-చిట్యాలటౌన్**



చిట్యాల మున్సిపాలిటీ రెండవ వార్డులోని సుందరయ్య కాలనీకి చెందిన మోత్కురు మల్లమ్మ మరణించారు. ఆదివారం ఆ విషయాన్ని మాజీ సింగిల్ విండో డైరెక్టర్ కోనేటి ఎల్లయ్య తెలుసుకొని మల్లమ్మ అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలోమున్సిపల్ వైస్ ఛైర్మెన్ కూరెళ్ల లింగస్వామి, కౌన్సిలర్లు జిట్టా బొందయ్య సిలివేరుశేఖర్, దాసరి నర్సింహ, ఎండీ. గౌస్, ఆరూరిసత్తయ్య, గండమల్ల శంకర్, ఉండ్రాతి కృష్ణ,హన్మంతృష్ణ, మేడినర్సింహ, మీసాలఅశోక్, ములపార్టీ శ్రీకాంత్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల పట్టణంలోని రెండో వార్డుకు చెందిన మోత్కూర్ మల్లమ్మ మృతి పట్ల బీజేపీ రాష్ట్ర నాయకులు, చిట్యాల మాజీ జెడ్పీటీసీ శేపూరి రవీందర్ ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అంత్యక్రియల కోసం ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం అందించి అండగా నిలిచారు. పట్టణ అధ్యక్షుడు కూరెళ్ల శ్రీను, ఉపాధ్యక్షుడు పాల రవి వర్మ, నాయకులు సతీష్, తాపీ మేస్త్రి సంఘం అధ్యక్షుడు పాల బిక్షం పాల్గొన్నారు.

## ప్రారంభమైన సమ్మక్క సారక్క జాతర

**నవతెలంగాణ-పెద్దవూర**

పెద్దవూర మండలం కుంకుండు చెట్టు తండా పంచాయతీ పరిధిలోని పొట్టిచెలిమ వద్ద చిన మేడారంగా వెలుగొందుతున్న సమ్మక్క, సారక్క జాతర గత 15 ఏళ్లుగా కొనసాగుతుంది. ఆదివారం భక్తి శ్రద్ధలతో అట్టహాసంగా ప్రారంభమయింది. జిల్లాలోని పలుగ్రామాల నుండే కాకా ఆంధ్ర ప్రదేశ్‌లోని గుంటూరు, ప్రకాశం జిల్లాల నుంచి భక్తులు భారీగా తరలి వచ్చారు సమ్మక్క, సారక్కకు మొక్కులు నిలువెత్తు బంగారాన్ని సమర్పించారు. నేడు, రేపు జరిగే ఈ జాతరకు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉందని ఆలయ అధ్యక్షులు గుంజా అంజమ్మ తెలిపారు. మూడు రోజుల పాటు ఉచితంఅన్నదాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. భక్తులకు త్రాగు నీళ్ల అందుబాటులో ఉంచామని ఆలయ కార్యదర్శి లక్ష్మీ రామస్వామి, ఆర్గనైజర్ గుంజ కృష్ణం రాజు, ఉపాధ్యక్షులు ననాగపురీ వంకటపతిరాజు తెలిపారు.

## పంచాయతీ కార్యదర్శి జగన్‌కు మాతృవియోగం

**నవతెలంగాణ-నకిరేకల్**

మండలంలోని మర్రూరు గ్రామపంచాయతీ కార్యదర్శి ఒంటెపాకజగన్‌కు మాతృవియోగం కలిగింది. జగన్ మాతృమూర్తి ఎల్లమ్మ శనివారం అనారోగ్యంతో మృతి చెందింది. ఆదివారం ఆమె మృతదేహాన్ని సిపిఎం నాయకులు బచ్చుపల్లి ప్రకాష్ రావు, యాట నర్సింహారెడ్డి, ఒంటెపాక వెంకటేశ్వర్లు, వంటపాక కృష్ణ, సాకుంట్ల నరసింహ, బుచ్చి రాములు, బాలస్వామి, వంటపాక అంబేద్కర్ నివాళులర్పించారు. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జెడ్పీటీసీ మాద ధనలక్ష్మి నగేష్‌గౌడ్, నాయకులు ఎల్లపురెడ్డి సైదిరెడ్డి, నోముల కేశవరాజు, దైద పరమేశం, ఆరుట్ల శ్రవణ్ నివాళులర్పించారు.

## చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలి

- రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు వీరమోహన్

**నవతెలంగాణ-మిర్యాలగూడ**



చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని చేనేత ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు వీరమోహన్ డిమాండ్ చేశారు. ఆదివారం మిర్యాలగూడలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించి ఎనిమిదేళ్ల పైగా కాలం అవుతుందని అన్నారు. సహకార సంఘాలను నామ మాత్రం చేస్తే ప్రయోజనము ఏంటి అని ప్రశ్నించారు. చేనేత కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో చేనేత సంక్షేమం కొరకు కు కేవలం 156 కోట్లు కేటాయించడం శోచనీయం అన్నారు. చట్ట సభల్లో చేనేత వర్గాలకు ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పున్న రాములు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాపోలు పరమేష్, ఎలగందుల కృష్ణవేణి, జిల్లా అధ్యక్షుడు తీరాందాస్ వేణు గోపాల్, రాపోలు వెంకటేశ్వర్లు, కార్యదర్శి రాపోలు వెంకటేశ్వర్లు, ఆర్గనైజేషన్ సెక్రటరీ కొంగరి నారాయణ, జిల్లా కార్యవర్గం ముసిని ప్రసాద్, పిల్లలమర్రి రవికుమార్, ఆనంద్ కుమార్, గుర్రం శ్రీనివాస్, మిర్యాల శ్రీనివాస్ మిర్యాలగూ వినోద్ పాల్గొన్నారు.

## అల్వార్‌స్వామి వర్థంతి

**నవతెలంగాణ-నకిరేకల్**

ప్రజల మనిషి, తెలంగాణ వైతాళికుడు, గ్రంథాలయాల నిర్మాత వట్టికోట అల్వార్ స్వామి 62వ వర్థంతి సందర్భంగా ఆదివారం శాలిగౌరారం మండలంలోని మాదారం గ్రామంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మామిడి సర్వయ్య, రైతుబంధు సమితి జిల్లా నాయకులు జేరిపోతుల చంద్రమౌళి, ఉప సర్పంచ్ మోదుగు అశోక్‌రెడ్డి, నాయకులు మామిడి రమేష్, బొల్లం సైదులు, అనంతుల సత్యనారాయణ, గర్రె శ్రీనివాస్, నోముల యాదయ్య, భత్తుల పరమేష్, ఎల్లబోయిన శంకర్, తీగల వెంకన్న పాల్గొన్నారు.

## ఎడ్లపందాలు ప్రారంభించిన వైఎస్ఆర్‌టీపీనాయకులు స్వామినాయక్

**నవతెలంగాణ-పెద్దవూర**

పెద్దవూర, సాగర్ తిరుమలగిరి మండలాల పరిధిలోని తూటిపేట తండా పంచాయతీ పరిధిలో కోనేటి పురంలో వెలసిన శ్రీ తిరుమల నాథస్వామి కల్యాణ ఉత్సవాల లో భాగంగా నిర్వహిస్తున్న జాతీయ స్థాయి ఎడ్ల పందాలను నాగార్జున సాగర్ నియోజక వర్గ వైఎస్ఆర్ టీపీ నియోజకవర్గ ఇంచార్జి రమావత్ స్వామినాయక్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జాతీయ స్థాయి ఎడ్ల పందాలు ఏర్పాటు చేయడం హర్ష నీయమన్నారు. ఎడ్ల పందాలలో మొదటి బహుమతి రూ.50,000 లు రెండవ బహుమతి 40,000 లు, మూడవ బహుమతి 30,000 లు, నాలుగవ బహుమతి 20,000 లు, ఐదవ బహుమతి 15,000 లు, ఆరవ బహుమతి 10,000 నగదును నిర్వాహకులు ఇస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఛైర్మెన్ బుర్రి రాంరెడ్డి హనుము, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌తోనే దేశాభివృద్ధి

**నవతెలంగాణ-నకిరేకల్**



ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీతోనే దేశ అభివృద్ధి సాధ్యమని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. నకిరేకల్ మండలం పాలెం గ్రామ పంచాయతీ అర్ధ వారి గూడెం గ్రామానికి చెందిన 50 కుటుంబాలు ఎమ్మెల్యే సమక్షంలో ఆదివారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలోనే గ్రామాలూ అభివృద్ధి చెందాయన్నారు. అందరూ సమిష్టిగా గ్రామాల అభివృద్ధికి తోడ్పాటు నందిస్తూ బీఆర్ఎస్ పార్టీకి అండగా ఉండాలని సూచించారు. పార్టీలో చేరిన వారిలో వార్డు సభ్యులు నోముల పాపులు, చింత శివ, అర్ధ సురేందర్ రెడ్డి, నాయకులు అర్ధ మల్ల రెడ్డి, అర్ధ రవీందర్ రెడ్డి, దగ్గుల రామలింగయ్య, దగ్గుల పురుషోత్తం, జానీ, అర్ధ వెంకట్‌రెడ్డి, యంపట్ల మల్లరెడ్డి కోనేటి వెంకటయ్య, అర్ధ శ్రీనివాస్‌రెడ్డి, కసుకూల బాలకృష్ణ రెడ్డి పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

**నవతెలంగాణ-మాడుగులపల్లి**



మండల పరిధిలోని పాములపహాడ్ ఇరవై ఐదు లక్షలు, కుక్కడం ఇరవై ఐదు లక్షలు, చిరుమర్తి పదిహేను లక్షలు, ఆగా మోత్కూర్ పదిహేను లక్షలు ఎస్టిడిఎఫ్, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరు అయిన ఎనభై లక్షల రూపాయల నిధులతో నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఆదివారం మిర్యాలగూడ శాసనసభ్యులు భాస్కర్‌రావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అన్ని రకాల ప్రజల అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జితేందర్ రెడ్డి, పంచాయతీరాజ్ ఏఈ నరేష్ కుమార్, జిల్లా కో ఆప్షన్ సభ్యులు మోసిన్ అలీ, మండల పార్టీ అధ్యక్షులు పాలుట్ల బాబయ్య, మాడ్గులపల్లి మండల రైతు బంధు సమితి అధ్యక్షులు మిర్యాల మధుసూదన్, పాక్స్ ఛైర్మన్ జేర్రిపోతుల రాములుగౌడ్, సర్పంచులు యాతం లక్ష్మి నరేందర్ రెడ్డి, నాంపల్లి శ్రీశైలం, మహ్మద్ అఫ్జల్, అల్లుబెల్లి గోవింద రెడ్డి, మారుతి వెంకట్ రెడ్డి, ఎం.పీ.టీ.సీలు యాతం కళింగ రెడ్డి, కత్తి కనకా రెడ్డి, కూరెళ్ళ వెంకట చారి, మట్టారెడ్డి, ఆగా మహేబలి, గ్రామ పార్టీ అధ్యక్షులు చింతకాయల సైదులు, పల్లా శ్రీనివాసులు, గుడే సత్యనారాయణ, ఎండి.సలీం, ఉప సర్పంచ్లు, వార్డ్ మెంబర్లు, తదితరులు పాల్గొన్నారు.

## కొరటికల్ గ్రామం బీఆర్ఎస్‌కు కొండంత అండ

**నవతెలంగాణ-మునుగోడు**



మునుగోడు నియోజకవర్గంలో కొరటికల్ గ్రామం బీఆర్ఎస్‌కు కొండంత అండగా నిలుస్తుందని ఆ గ్రామాన్ని ఎల్లప్పుడు గుండెల్లో పెట్టుకొని చూసుకొని అభివృద్ధి చేసే బాధ్యత తనదేనని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆ గ్రామంలో రూ.50 లక్షల నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ఆరు నెలల్లో మునుగోడు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బండా పురుషోత్తం రెడ్డి, గ్రామ సర్పంచ్ వల్లూరి పద్మ లింగయ్య, ఎంపీటీసీ మిరియాల లక్ష్మమ్మ బీరప్ప, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు మందుల సత్యం, ఉప సర్పంచ్ ఎల్లంకి యాదగిరిగౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మామిళ్ల వెంకట్ రెడ్డి, అయితగొని లాల్ బహదూర్ గౌడ్, అయితగోని శేఖర్, శిగ్గమల్ల కిషోర్, దండు యాదయ్య, అయితరాజు పర్వతాలు, ఎల్లంకి శ్రీశైలం, బొల్ల శ్రీను, బొల్ల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

**నవతెలంగాణ-నకిరేకల్**




మండలంలోని చందుపట్ల గ్రామానికి చెందిన గూడపూరి సైదులు ప్రమాదంలో రెండు కాళ్లుకోల్పోయారు. ఆదివారం బీఆర్ఎస్ నాయకులు బచ్చుపల్లి గంగాధర్‌రావు ఆ కుటుంబాన్ని పరామర్శించి వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. బాధిత కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అనంతరం నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డు చెందిన ఒంటెపాక ఎల్లమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట నాయకులు బెజవాడ లక్ష్మీనారాయణ, ఎర్ర దయాకర్, కోటగిరి రాధాకృష్ణ, తాడువాయి శేఖర్,నాగరాజు, సతీష్, కోటేశ్,మాహేష్,సంపత్, శివ,సందీప్, శ్రీకాంత్, వెంకన్న పాల్గొన్నారు.

## వంటెపాక ఎల్లమ్మ మృతికి సంతాపం

**నవతెలంగాణ-నకిరేకల్**

గ్రామపంచాయతీ కార్యదర్శి ఒంటెపాక జగన్ మాతృమూర్తి వంటపాక ఎల్లమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం టీపీసీసీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ మృత దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఎండీ. యూసుఫ్, చెనగోని రాజశేఖర్ గౌడ్, వంటెపాక సతీష్, వంటెపాక నక్షత్, వంటెపాక భాస్కర్, పందిరి సతీష్ పాల్గొన్నారు.

అనుదినం జనపక్షం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
సోమవారం 06 ఫిబ్రవరి 2023





## నూతన వస్త్రాలయాన్ని ప్రారంభించిన ఆరాధ్య ఫౌండేషన్ చైర్మెన్

**నవతెలంగాణ-తిరుమలగిరి**

తిరుమలగిరి మండలకేంద్రంలో ఆరాధ్య ఫౌండేషన్ రాష్ట్ర సభ్యులు ముద్రబోయిన ఉప్పలయ్య కుమారుడు ముద్రబోయిన అనిల్ నూతనంగా ఏర్పాటు చేసిన చిన్మయి



కలెక్షన్స్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి తెలంగాణ ఉద్యమకారులు ఆరాధ్య ఫౌండేషన్ చైర్మెన్ తాడోజు వాణి శ్రీకాంత్‌రాజ్ హాజరై ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యుల, ఆరాధ్య ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లోకి చేరికలు

**నవతెలంగాణ-తిరుమలగిరి**

తిరుమలగిరి పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో ఆదివారం తుంగతుర్తి మండలం వెలుగుపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు గుడిపాటి మహేందర్,గుడిపాటి ముత్తయ్య, చింతకుంట్ల లోకేష్, మోరగుండ్ల అవిలయ్య, గుడిపాటి చందు, మల్లెపాక మల్లేష్, గుడిపాటి రాంబాబు, గుడిపాటి మధు, సూదన్, పందిరి రమేష్ వారితో పాటు పలువురు నాయకులు బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై ఎమ్మెల్యే డా.గాదరి కిశోర్‌కుమార్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.నూతనంగా పార్టీలోకి చేరిన వారికి గులాబీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.



## జాతరలో ఆహార విక్రయకేంద్రాల పరిశీలన

**నవతెలంగాణ-చివ్వెంల**



దురాజ్‌పల్లిలోని పెద్దగట్టు లింగమంతుల స్వామి ఆదివారం జాతరలో వివిధ ఫుడ్ స్టాళ్లను ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీ చేశారు.రాష్ట్ర నోడల్ అధికారి జ్యోతిర్మయి, సూర్యాపేట జిల్లా ఫుడ్ డిసిగ్నేటెడ్ ఆఫీసర్ కల్యాణ్‌చక్రవర్తి ఆధ్వర్యంలో ఆహార విక్రయదారుల స్టాళ్లను పరిశీలించారు.ఆహార విక్రయదారులు ఆహార పదార్థాలపై మూతలు ఉంచాలని, బహిరంగంగా అమ్మే పదార్థాలపై కవర్లు కప్పి ఉంచాలని ఆదేశించారు.సూర్యాపేట ఆహార భద్రత, తనిఖీ అధికారి కల్యాణ్‌చక్రవర్తి మాట్లాడుతూ తిను బండారాలలో అధిక మోతాదులో రంగులు వాడకూడదని హెచ్చరించారు.భక్తులకు నాణ్యమైన ప్రసాదాలు అందించడానికి ఏర్పాట్లు చేశామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆహార భద్రత అధికారులు కృష్ణమూర్తి, యాదాద్రి ఆహార భద్రత అధికారిస్వాతి, వనపర్తి ఆహార భద్రత అధికారి నీలిమ, లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలకు ప్రహరీలు నిర్మించాలి

**నవతెలంగాణ-అర్వపల్లి**

తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని గురుకుల హాస్టళ్లకు, మోడల్ స్కూళ్లకు, కస్తూర్బాగాంధీ స్కూళ్లకు వెంటనే ప్రహరీలను నిర్మించాలని సీపీఐయూ నాయకుడు ఈదురు వీర పాపయ్య డిమాండ్ చేశారు.ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు.తుంగతుర్తి నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాలలో హాస్టల్ పిల్లల్ని మాత్రం కచ్చితంగా ఆదుకోవాలన్నారు.అన్ని వసతులు కల్పిస్తూ నాణ్యమైన భోజనం అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో వెలుగోరి రమేష్, వేముల పెదనర్సయ్య, ఏశబోయిన సుధీర్, సరస్వతి, మల్లేశ్వరి, కవిత,ఆంజనేయులు, తిరుపతి ,నర్సయ్య, మల్లేశ్ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**నవతెలంగాణ-చివ్వెంల**



ఆగి ఉన్న లారీకి వెనుక నుండి కారు ఢీకొనడంతో వ్యక్తి మృతి చెందిన ఘటన గుంజలూరు వద్ద ఆదివారం చోటు చేసుకుంది.ఎస్సై విష్ణుమూర్తి తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్ నుండి విజయవాడ వెళ్తున్న లారీ గుంజాలూరు వద్ద రోడ్డు పక్కకు ఆగి ఉన్న ఉండగా విజయవాడకు కారులో వెళ్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయ రాఘవపురానికి చెందిన సుంకరి బ్రహ్మం(35) వెనక నుండి ఢీకొనడంతో బ్రహ్మం అక్కడికక్కడే మృతిచెందాడు.స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో ఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు.మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం సూర్యాపేట జనరల్ హాస్పిటల్‌కు తరలించారు.కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## బీఆర్ఎస్‌లో చేరికలు

**నవతెలంగాణ-తుంగతుర్తి**



నిరుపేద ప్రజలకు అండగా సీఎం కేసీఆర్ సారథ్యంలో అద్భుతమైన పథకాలు అమలు చేస్తున్నారని బీఆర్ఎస్ శ్రేణుల్లో జోష్ పెరిగిందని ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ అన్నారు.ఆదివారం మండలపరిధిలోని వెలుగుపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలను గుడిపాటి మహేందర్, గుడిపాటి ముత్తయ్య, చింతకుంట్ల లోకేష్, మూరగుండ్ల అవిలయ్య ,గుడిపాటి చందు, మల్లెపాక మహేష్, గుడిపాటి రాంబాబు, గుడిపాటి మధు మొత్తం పది కుటుంబాల నుంచి వచ్చిన వారికి ఎమ్మెల్యే కండువాలు కప్పి ఆహ్వానించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ రాష్ట్ర ప్రయోజనాలు, ప్రజాసంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నుంచి నేతలు ప్రజాప్రతినిధులు బీఆర్ఎస్ వైపు పరుగులు పెడుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, మండలఅధ్యక్షులు తాటికొండ సీతయ్య, వైస్‌ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలంయాదవ్, జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్,మండల ప్రధాన కార్యదర్శి కటకం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ప్రజావాణి రద్దు

**నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్**

పెద్దగట్టు జాతర సందర్భంగా ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నామని జిల్లా రెవెన్యూ అధికారి రాజేంద్రకుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.అధికారులందరూ పెద్దగట్టు జాతర విధులలో ఉన్నందున ప్రజావాణి రద్దు చేయడమైనదన్నారు.ప్రజావాణి కార్యక్రమానికి వచ్చే అర్జీదారులు విషయాన్ని గ్రహించి సహకరించాలని పేర్కొన్నారు.తదుపరి సోమవారం ప్రజావాణి కార్యక్రమం యథావిధిగా జరుగుతుందని తెలిపారు.

## విద్యార్థులకు క్విజ్ పోటీలు

**నవతెలంగాణ-తిరుమలగిరి**

ఉమ్మడి తిరుమలగిరి మండలం తెలంగాణ మోడల్ స్కూల్ అనంతారంలో శనివారం లయన్స్ క్లబ్, మార్గం ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా 15 పాఠశాలల మధ్య క్విజ్ పోటీలు ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లయన్ డాక్టర్ ఆర్య మార్కెటింగ్ కోఆర్డినేటర్ మార్గం ప్రభాకర్, ప్రవీణ్‌లు హాజరయ్యారు.హోరాహోరీగా జరిగిన క్విజ్ పోటీల్లో గెలుపొందిన పాఠశాలలు మొదటి, ద్వితీయ, తృతీయ, చతుర్థ బహుమతులు గెలుపొందాయి.మొదటి బహుమతిగా కృష్ణవేణి టాలెంట్ స్కూల్, ద్వితీయ బహుమతిగా జెడ్పీహెచ్‌ఎస్ వెలిశాల, తృతీయ బహుమతిగా జెడ్పీహెచ్‌ఎస్ ఈటూరు, చతుర్థ బహుమతిగా ఫాతిమా హైస్కూల్ పాఠశాలలు గెలుచుకున్నాయి.వీరికి దాత నాగేంద్రాచారి సహాయంతో షీల్డ్, సర్టిఫికెట్‌తో పాటు పారితోషికం అందించారు.అదేవిధంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జలగం రామచంద్రయ్య పుట్టినరోజు సందర్భంగా గెలుపొందిన విద్యార్థులకు క్లబ్ ఆధ్వర్యంలో సర్టిఫికెట్‌తో పాటు షీల్డ్, గోడ గడియారాలు అందజేశారు.పోటీలలో పాల్గొన్న విద్యార్థులందరికీ ఉపాధ్యాయుడు ఎల్లయ్య తయారుచేసిన 150 పేజీల టెక్స్ పేపర్స్ విద్యార్థులకు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు జలగం రామచంద్రయ్య మాట్లాడుతూ విద్యయే మనిషి జీవితానికి వెలుగునిస్తుందన్నారు.మనిషి వికాసానికి నడవడిక తోడ్పడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు డాక్టర్ చంద్రశేఖర్, మార్గం ప్రభాకర్, దండి ప్రవీణ్‌కుమార్, క్లబ్ అధ్యక్షుడు జలగం రామచంద్రయ్య, కార్యదర్శి ఐత శ్రీనివాస్, కోశాధికారి సురేష్‌కుమార్, ఇమ్మడి వెంకటేశ్వర్లు, కృష్ణమాచారి,కె.లక్ష్మయ్య, సుందర్, గణేష్, సోమేశ్, లక్ష్మణ్,యాకయ్య,మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ బాలరాజు, వెలిశాల పాఠశాల ప్రధానో పాధ్యాయులు, మోడల్‌స్కూల్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## నిరుపేదకు ఆర్థికసాయం అందజేత

**నవతెలంగాణ-తిరుమలగిరి**



మున్సిపల్ పరిధిలోని 5వ వార్డ్ జంగాలకాలనీలో తిరుపతి గోవర్ధన్ పూరి గుడిసె వారం రోజుల కింద విద్యుద్ఘాతంతో కాలి బూడిదైంది.దీంతో మున్సిపల్ చైర్‌పర్సన్ పోతరాజు రజిని భర్త సీఐ రాజశేఖర్ స్పందించి రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు.

## సీసీరోడ్ల నిర్మాణపనులు ప్రారంభం

**నవతెలంగాణ-తిరుమలగిరి**

తిరుమలగిరి మున్సిపల్‌పరిధిలోని మాలిపురం 5వ వార్డు పద్మశాలికాలనీలో ఆదివారం సీసీరోడ్ల నిర్మాణపనులకు మున్సిపల్ చైర్‌పర్సన్ పోతరాజు రజిని రాజశేఖర్ శంకుస్థాపన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో సీసీరోడ్ల నిర్మాణపనులకు రూ.3 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జంపాల వెంకన్న,మోదెప వీరన్న, వెంకన్న, వంగరి బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.



# గజ్జెకట్టి బోనమెత్తి..

- పల్లెలన్నీ పెద్దగట్టుకు పయనం
- కేసారం దేవరపెట్టెకు పూజలు
- శివనామస్మరణతో హోరెత్తిన పెద్దగట్టు
- కొనసాగిన గంపల ప్రదర్శన

**నవతెలంగాణ-సూర్యాపేట**



రాష్ట్రంలోనే రెండో అతిపెద్ద జాతర అయిన సూర్యాపేట జిల్లాలోని పెద్దగట్టు జాతర ఆదివారం అట్టహాసంగా ప్రారంభమైంది. వందలాదిగా బండ్లు.. లక్షలాదిగా జనం.. బారులై పెద్దగట్టుకు పయనమయ్యారు.ఓ లింగ... ఓ లింగ అనే నామస్మరణతో గొల్లగట్టు హోరెత్తింది. ఆదివారం రాత్రి కేసారం నుండి తెచ్చిన దేవర పెట్టెను జనం తిలకించి పులకించారు. గుట్టపై జనం కిటకిటలాడారు. నెత్తిపై గంపలు, కాళ్లకు గజ్జెలు, చేతిలో కటార్లు, భేరీలు మోగిస్తూ అలంకరించిన గొర్రెలను గుడి చుట్టూ ప్రదక్షిణలు చేయించి మొక్కులు తీర్చుకున్నారు.జాతర ముందుగా సూర్యాపేట మండలం కేసారం గ్రామంలో సంప్రదాయం ప్రకారం మెంతబోయిన, మున్నా, గొర్ల వంశస్తులు దేవరపెట్టకు ప్రత్యేక పూజలు చేసి కదిలించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. రాత్రి గొల్ల గట్టుకు భక్తులు చేరుకొని ఆలయం చుట్టూ గంపల ప్రదర్శన నిర్వహించారు. దారి పొడవునా కూడా గంపల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ జాతరకు రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, కర్నాటక, ఒడిస్సా రాష్ట్రాలకు చెందిన దాదాపు 15 లక్షల మందికి పైగా భక్తులు తరలి రానున్నారు.ప్రధానంగా కేసారం గ్రామం నుంచి చౌడమ్మతల్లి ఉన్న దేవర పెట్టను తీసుకొని పెద్దగట్టుకు తీసుకురావడం జాతరలో కీలక ఘట్టం. దీనికోసం ప్రభుత్వం తరపున విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, కలెక్టర్ వెంకట్రావు,ఎస్పీ రాజేంద్రప్రసాద్, పెద్దగట్టు చైర్మన్ కోడి సైదులు యాదవ్, డి.సి.యం.యస్ చైర్మన్ వట్టే జానయ్య యాదవ్,ఆర్ డి ఓ రాజేంద్ర కుమార్, మున్సిపల్ కమిషనర్ రామాంజనేయరెడ్డి తదితరులు కేసారం గ్రామానికి చేరుకొని అక్కడ పెద్దగట్టు పూజారులు మెంతబోయిన, మున్నా, గొర్ల వంశీయులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి దేవరపెట్టను కదిలించారు. యాదవులు, గిరిజనులు ఆదివారం రాత్రి పెద్దగట్టు లింగమంతుల స్వామిని దర్శించుకున్నారు. జాతరకు ఆదివారం ఉదయం నుంచే భక్తుల సందడి మొదలైంది. గుట్ట ప్రాంతమంతా ప్రాంతమంతా జాయింట్ వీలర్,సర్కస్,రంగులరాట్నం, మ్యాజిక్ షో,రకరకాల తిను బండరాలు, వివిధ రకాల షాపులతో కళకళ లాడుతున్నది. సారలమ్మకు, నాగదేవతకు, ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాతర ప్రాంతమంతా ఆదివారం రాత్రి జనసంద్రమైంది. రాత్రి నుంచి భక్తులు వివిధ ప్రాంతాల నుంచి ట్రాక్టర్లు, లారీలలో తరలివచ్చారు. జాతీయ రహదారిపై సూర్యాపేట నుంచి మూడు కిలోమీటర్ల దాకా భక్తుల వాహనాల కనిపించాయి.పోలీస్ సిబ్బంది అడగడుగునా ట్రాఫిక్ నియంత్రించారు.

**ఎటు చూసినా ఓ లింగా నామస్మరణే...**

భక్తులు గంపలను నెత్తిపై పెట్టుకుని వారి సాంప్రదాయ పద్ధతిన గజ్జెల లాగులు ధరించి, కాళ్లకు గజ్జెలు కట్టుకొని కటార్లు చేతబట్టి భేరీలు మోగిస్తూ గొర్రెలకు అలంకరణ చేసి గుడి చుట్టూ మూడు సార్లు ప్రదక్షణలు చేశారు. కుటుంబ సభ్యులంతా ప్రదర్శనలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం గుడికి సమీపంలో గొర్రెలను బలి ఇచ్చారు. సోమవారం నాడు ఐదు లక్షలకు పైగా భక్తులు హాజరవుతారని అధికారులు భావిస్తున్నారు.

**సోమవారం బోనాలు....**

నేటి తెల్లవారుజాము నుంచి గుట్ట వద్ద భక్తులు పసుపు, కుంకుమతో బోనాన్ని అలంకరించుకొని ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి దేవుళ్లకు సమర్పిస్తారు. బోనాల రోజు ఆలయం కిటకిటలాడుతుంది. స్థానిక పోలీసు అధికారులు జాతరకు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. మున్సిపల్, విద్యుత్తు, వైద్యఆరోగ్య శాఖ, రెవిన్యూ, పోలీసు, ఎక్సైజ్ విభాగాల అధికారులు విధులు నిర్వర్తిస్తూ పరిసర ప్రాంతాలను అప్రమత్తం చేస్తూ భక్తులకు ఎలాంటి అసౌకర్యాలూ కలగకుండా చర్యలు తీసుకున్నారు. పురపాలక సంఘం అధికారులు పారిశుధ్య ఏర్పాట్లను చేశారు





## 50వేల మెజార్టీతో కాంగ్రెస్ గెలుపు ఖాయం

- ఈనెలాఖరుతో రద్దుకానున్న అసెంబ్లీ
- నల్లగొండ ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**నవతెలంగాణ-కోదాడరూరల్**

వచ్చే ఎన్నికల్లో కోదాడ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి 50వేల మెజారిటీ ఖాయమని ఎంపీ ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో జిల్లా పట్టణంలో జరిగిన హాథ్‌సే హాథ్ జోడీ కార్యక్రమంపై అవగాహన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో అధికారంలో వున్న మోడీ, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కేసీఆర్‌లు దేశాన్ని, రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారని విమర్శించారు. గ్యాస్, పెట్రోల్, డీజీల్ రూపంలో మోడీ, కాళేశ్వరం ప్రాజెక్ట్ పేరుతో కేసీఆర్ ప్రజా ధనాన్ని కొల్లగొట్టారని విమర్శించారు. కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ చేసిన భారత్ జోడో యాత్ర కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు విజయవంతంగా కొనసాగిందని తెలిపారు. దేశ సమైక్యత, సమగ్రతల కోసం ఆయన ఈ యాత్ర నిర్వహించారన్నారు. ఆయన చేసిన యాత్ర ఉద్దేశ్యం, కాంగ్రెస్ పార్టీ విధానాలను ఇంటింటికీ తెలియజేసేందుకు హాథ్ సే హాథ్ జోడీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతీ నాయకుడు, కార్యకర్త పాల్గొనాలని కోరారు. కోదాడ, హుజూర్నగర్ నియోజకవర్గాలలో పోలీసులు బీఆర్ఎస్ కార్యకర్తలుగా మారిపోయారని ఆరోపించారు. ఈ రెండు నియోజకవర్గాలలో అధికార పార్టీ నాయకుల ఆదేశాల మేరకు పోలీసులు, రెవెన్యూ అధికారులు పని చేస్తున్నారని, ఇది సరైనది కాదని, వారు తమ పద్ధతి మార్చుకోవాలని లేనిపక్షంలో తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. కోదాడ నియోజకవర్గంలో పోలీసులు ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్‌కు గులాంగిరి చేస్తున్నారని, తమ కార్యకర్తలపై తప్పుడు కేసులు పెడుతూ జైలుకు పంపిస్తున్నారన్నారు. నియోజకవర్గంలో మట్టి మాఫియాకు అంతు లేకుండా పోయిందని, దీనిపై తాము ఫిర్యాదు చేసినా అధికారులు చర్యలు తీసుకోవడం లేదన్నారు. మట్టి, మద్యం, రేషన్ బియ్యం దందాలు జోరుగా నడుస్తున్నాయని, వీటిలో అధికార పార్టీ నాయకులు, అధికారులు వాటాలు పంచుకుంటున్నారని విమర్శించారు. చివరకు ఎస్సీలకు ఇచ్చిన దళిత బంధుకు అమలులో కూడా అధికార పార్టీ నాయకులు రాబందుల్లా తయారయ్యారని విమర్శించారు. తమ కార్యకర్తలపై పెట్టే కేసులకు త్వరలోనే బదులు తీర్చుకుంటామని హెచ్చరించారు. కోదాడ నియోజకవర్గంలో రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ 50వేల మెజారిటీతో విజయం సాధిస్తుందని, మెజారిటీ ఒక్క ఓటు తగ్గినా తాను రాజకీయ సన్యాసం చేస్తానని తెలిపారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, కార్యక్రమ పీసీసీ పరిశీలకులు జీ. నిరంజన్, డీసీసీ అధ్యక్షుడు చెవిటి వెంకన్న, పీసీసీ రాష్ట్ర కార్యదర్శి చింటకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, నాయకులు పార సీతయ్య, వంగవీటి రామారావు, పలువురు మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్‌గా సాయికుమార్

**నవతెలంగాణ-నాగారం**



మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నియామకాన్ని ఆదివారం చేపట్టారు. టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు శ్రీరామ్‌రెడ్డి దామోదర్‌రెడ్డి డీసీసీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, జిల్లా జనరల్ సెక్రెటరీ ఆకుల బుచ్చిబాబు ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తొడుసు లింగయ్య యాదవ్ ఆధ్వర్యంలో కొలిపాక సాయికుమార్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నాగారం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు యాల్మకంటి సోమయ్య, తుంగతుర్తి నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఈదుల రమేష్ చంద్ర, కట్టంగూరు వెంకటరెడ్డి, పంది శ్రీనివాస్, బండ గొర్ల కుమారస్వామి, ఆకుల శ్రీనివాస్, బొజ్జ చంద్రయ్య, మంగ దొడ్ల దశరథ, షేక్ జానీ, తదితరులు పాల్గొన్నారు.

## లింగమంతులస్వామిని దర్శించుకున్న ఎమ్మార్పీఎస్,ఎంఎస్‌పీ నాయకులు

**నవతెలంగాణ-చివ్వెంల**

13-02-2023 జరిగే విజయవాడ హైదరాబాద్ రహదారుల దిగ్బంధం విజయవంతం కావాలని, పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని ఎమ్మార్పీఎస్,ఎంఎస్‌పీ నాయకులు దురాజ్‌పల్లిలోని లింగమంతుల స్వామి జాతరలో దర్శించుకుని వేడుకున్నారు.ఈ కార్యక్రమం లో ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు మంద కుమార్, చిన్న శ్రీరాములు, యాతాకుల రాజయ్య, ములకలపల్లి రవి, కొమ్ము శేఖర్, బొడ్డు విజయ్‌కుమార్,చెరుకుపల్లి కిరణ్, చెరుకుపల్లి సతీష్, మిరియాల చిన్ని తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి హాత్ సే హాథ్ జోడో అభియాన్, గడప గడపకూ కాంగ్రెస్

**నవతెలంగాణ-సూర్యాపేట**



భారత్ జోడో యాత్రకు కొనసాగింపుగా ఏఐసీసీ ఆదేశాల మేరకు ఈ నెల 6 వ తేదీ నుంచి కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించే హాత్ సే హాత్ జోడో అభియాన్ యాత్రను జయప్రదం చేయాల్సిందిగా డీసీసీ అధ్యక్షులు చెవిటి వెంకన్నయాదవ్ పిలుపునిచ్చారు.ఆదివారం స్థానిక జిల్లా కేంద్రంలోని డీసీసీ కార్యాలయంలో నిర్వహించిన హాత్ సే హాథ్ జోడో అభియాన్ సూర్యాపేట,తుంగతుర్తి నియోజకవర్గాల సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు.విచ్ఛిన్నకర శక్తుల నుంచి దేశాన్ని కాపాడడం కోసం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు వాన, చలిని లెక్క చేయకుండా భారత్ జోడోయాత్ర చేశారని తెలిపారు.రాహుల్‌గాంధీని స్ఫూర్తిగా తీసుకొని జిల్లాలో హాత్ సే హాత్ జోడో అభియాన్‌యాత్రను విజయవంతం చేయడానికి అందరూ కలిసి కట్టుగా పనిచేయాలని కోరారు.రెండు నెలల పాటు నిర్వహించే హాత్‌సే హాత్ జోడో యాత్రలో రాహుల్‌గాంధీ సందేశాన్ని ప్రతి ఇంటికి తీసుకువెళ్ళాలని విజ్ఞప్తి చేశారు.కాంగ్రెస్ ఆలోచనలు, భావాజాలాన్ని ప్రచారం చేసి హాత్ సే హాత్ జోడో యాత్రలో ప్రజలను భాగస్వాములను చేయాలన్నారు.కాంగ్రెస్ శ్రేణులు రెండు నెలల పాటు కష్టించి పని చేయడానికి కార్యకర్తలు సమయాత్తం కావాలని పిలుపునిచ్చారు.ప్రజాస్వామికవాదులు, లౌకిక వాదులు కాంగ్రెస్ చేసే ప్రయత్నంలో భాగస్వాములు కావాలని కోరారు.సూర్యాపేట నియోజకవర్గ హాత్‌సే హాథ్ జోడో అభియాన్ కార్యక్రమం పట్టణంలోని 24 వార్డులో ప్రారంభిచనునట్లు తెలిపారు.హాత్ సే హాథ్ జోడో అభియాన్ సూర్యాపేట నియోజకవర్గ కన్వీనర్‌గా ధరావత్‌వీరన్ననాయక్,తుంగతుర్తి నియోజకవర్గానికి గుడిపాటి నర్సయ్యలను నియమించినట్టు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ డెలిగేట్స్‌గా కొప్పుల వేణారెడ్డి,గుడిపాటి నర్సయ్య,టీపీసీసీ అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వర్‌రావు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు యండి అంజద్ అలీ, వర్కింగ్ ప్రెసిడెంట్ చెంచల శ్రీనివాస్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కుమ్మరి కుంట్ల వేణుగోపాల్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బైరు శైలేందర్‌గౌడ్,మున్సిపల్ కౌన్సిలర్ వేములకొండ పద్మ సైదులు, మండల,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోతి గోపాల్‌రెడ్డి,ధరావత్ వీరన్ననాయక్, దండి రమేష్,ముక్కాల అవిలమల్లుయాదవ్, కందాల వెంకట్‌రెడ్డి,నాగం సుధాకర్‌రెడ్డి, దొంగరి గోవర్దన్,అన్నెబోయిన సుధాకర్, మొరపక సత్యం,పోలెబోయిన లింగంయాదవ్, వంగాలసత్యనారాయణ, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు నెల్లుట్ల లింగస్వామి, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కుంట్ల వెంకటనాగిరెడ్డి, సయ్యద్ ఖమ్రుద్దీన్, జిల్లా అధికార ప్రతినిధి కుండమల్ల శేఖర్, డీసీసీ కార్యదర్శులు అక్కేనపల్లి జానయ్య, ఎల్గూరి వెంకటేశంగౌడ్,చెరుకు రాము, సేవాదళ్ చీఫ్ ఆలేటి మాణిక్యం, కాంగ్రెస్ ఓబీసీ సెల్ పట్టణఅధ్యక్షుడు రావుల రాంబాబు, పట్టణ ఉపాధ్యక్షుడు అన్నమయ్య రాము, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పిండిగ విజయ్‌కుమార్, గడ్డం వెంకన్న,పోలెబోయిన నరేష్ పిల్లే,బొమ్మగాని వెంకన్నగౌడ్, రెడ్ హౌస్ ఇన్‌చార్జి నరేందర్‌నాయుడు తంగెళ్ల వీరారెడ్డి,శిరంశెట్టి పప్పి,నారాయణ ప్రవీణ్‌రెడ్డి,జమండ్ల సత్యనారాయణరెడ్డి, సందానబోయిన సైదులు, గోలి రాంరెడ్డి, పసుల అశోక్‌యాదవ్, కోడికుమార్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిగత ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి



**నవతెలంగాణ-సూర్యాపేట**

వ్యక్తిగత ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ శ్రద్ధ వహించాలని పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు అప్పం శ్రీనివాసరావు, బీఆర్ఎస్ జిల్లా నాయకులు గండూరి కృపాకర్ అన్నారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ సూర్యాపేట , పద్మశాలి యువజన విభాగం ఆధ్వర్యంలో అపోలో డయాగ్నస్టిక్ సెంటర్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత రక్త పరీక్షల శిబిరానికి వారు ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడారు.ఆరోగ్య పరిరక్షణకు రెగ్యులర్‌గా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలన్నారు.ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.వ్యాయామాన్ని నిత్య జీవితంలో భాగం చేసుకోవాలన్నారు.పద్మశాలి యువజన సంఘం, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత రక్త పరీక్షల శిబిరం నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు.అనంతరం షుగర్, కొలెస్ట్రాల్ పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మెన్ పెండెం చంద్రశేఖర్, పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి చలమల్ల నర్సింహ, లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ రమేష్‌చంద్ర, పద్మశాలి యువజన విభాగం అధ్యక్షులు మిట్టకోల యుగంధర్, సంఘం ప్రచార కార్యదర్శి, కార్యక్రమ నిర్వాహకులు పున్నం వెంకన్న, కొంగరి ఉపేందర్, జగదీష్, అపోలో డయాగ్నస్టిక్ సెంటర్ సూర్యాపేట ఇన్‌చార్జి గంజి రాము, గంజి సంతోష్ , మహేష్ ,రాచకొండ శ్రీనివాస్,సాలయ్య,భిక్షం, వెంకట్,సందీప్,కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్ గౌడ కులస్తులకు రూ.500 కోట్లు కేటాయించాలి

**నవతెలంగాణ-నూతనకల్**


రాష్ట్ర బడ్జెట్‌లో గౌడ కులస్తుల సమగ్ర అభివృద్ధి కోసం రూ.500 కోట్లు కేటాయించాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బత్తుల జనార్దన్‌గౌడ్ ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.ప్రభుత్వానికి ఎక్సైజ్‌శాఖ ద్వారా గౌడ కులస్తులు తరతరాల నుండి శిస్తురూపంలో ఆదాయం కల్పించే కల్పిస్తున్న గౌడ కులస్తులను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని విమర్శించారు.అధిక జనాభా కలిగిన గౌడ కులస్తులకు గౌడబంధును వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రమాదవశాత్తులో మరణించిన వారికుటుంబసభ్యులకు రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియాను 15 రోజులలోపు అందించాలని కోరారు.పింఛన్లు రూ.5 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు.ప్రతి మండలకేంద్రంలో నీరాప్రాజెక్టు ఏర్పాటు చేసి గౌడ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రతి గ్రామంలో గౌడకుల సంఘ భవనాన్ని నిర్మాణం చేపట్టాలని,ఐదెకరాలను పంపిణీ చేసి ఇందులో ఉపాధిహామీచట్టం, హరితహారంలో భాగంగా తాటి,ఈత, ఖర్జూర వనాలను నాటి పెంచాలని కోరారు.అర్హులైన ప్రతి ఒక్కరికి ద్విచక్ర వాహనాన్ని ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేయాలని కోరారు.

## ట్రాఫిక్ డైవర్షన్‌లో విఫలమైన పోలీసులు

**నవతెలంగాణ-చివ్వెంల**

లింగమంతుల స్వామి జాతర సందర్భంగా హైదరాబాద్-విజయవాడ హైవేపై ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ఆదివారం నుంచి గురువారం వరకు రూల్స్ అమల్లో ఉన్నాయి.హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై సూర్యాపేట వద్ద ట్రాఫిక్ మళ్లించడంలో పోలీసులు విఫలమయ్యారు.ఆదివారం ఉదయం ట్రాఫిక్ డైవర్షన్ నిర్వహించాల్సి ఉండగా మధ్యాహ్నం వరకు డైవర్షన్ చేపట్టకపోవడంతో వాహనదారులు ఇబ్బందులకు గురయ్యారు.దురాజ్‌పల్లి వద్ద కారును లారీ వెనుక భాగం నుండి ఢీకొనగా ప్రమాదం జరగకపోవడంతో ఊపిరిపీల్చుకున్నారు.





## బీఆర్ఎస్‌లో పలువురు చేరిక

**నవతెలంగాణ-వలిగొండరూరల్**

మండలంలోని సంగెం గ్రామానికి చెందిన వివిధ పార్టీల కార్యకర్తలు ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో ఆదివారం చేరారు.చేరిన వారిలో షేక్‌మదార్, షేక్ జహంగీర్, షేక్ ఖాదర్, షేక్ రసూల్, షేక్ మౌలానా, షేక్ మగ్గం, షేక్‌లాల్ మహ్మద్, షేక్ సయ్యద్, బురాన్, సయ్యద్ సర్దార్, సయ్యద్ సైదులు, సయ్యద్ నాగులు, సయ్యద్ షరీఫ్, దాదాపు 50 మంది వరకు బీఆర్ఎస్‌లో చేరారు.వీరికి ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో వలిగొండ సింగిల్ విండో చైర్మెన్ వెంకట్‌రెడ్డి, మండల బీఆర్ఎస్ అధ్యక్షులు తుమ్మలవెంకట్‌రెడ్డి, సంగెం సర్పంచ్ కీసర్ల రాంరెడ్డి, గ్రామఅధ్యక్షులు ఉండాడు వెంకటేశం, మాజీ సర్పంచ్ కాసులకృష్ణ,ఉపసర్పంచ్ నాగరాజు, రైతు సంఘం అధ్యక్షులు సుర్కంటి లక్ష్మారెడ్డి, బద్దం రాఘవేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రభుత్వ విప్

**నవతెలంగాణ-ఆలేరుటౌన్**



మండలకేంద్రంలోని ఇమ్మడి నర్సింహారెడ్డి ఫంక్షన్‌హాల్‌లో గవ్వల కిష్టయ్య ఉమా కూతురు వివాహ వేడుకలకు ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ఆలేరు మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్టమల్లేష్, పట్టణ ప్రధానకార్యదర్శి పత్తి వెంకటేష్, మాజీ సర్పంచ్ దాసిసంతోష్, ఆలేటి అనిల్, దయ్యాలసంపత్, బింగి గణేష్, అందెభరత్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులకు మూడునెలలుగా అందని వేతనాలు

- పస్తులతోనే పనులు
- పండుగలకు జీతాలు అందని వైనం తక్కువ సిబ్బందితో ఎక్కువ పనులు
- పొద్దు పొడవక ముందే పనుల్లో
- మున్సిపల్‌లో 56 మంది సిబ్బందితోనే పనులు

**నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి**



మూడు నెలల నుండి జీతాలు లేవు

భూదాన్ పోచంపల్లి నూతనంగా ఏర్పడిన మున్సిపాలిటీలో పనిచేస్తున్న సిబ్బందికి వంద రోజులైనా జీతాలు ఇవ్వడం లేదు.నవంబర్,డిసెంబర్,జనవరి నెలతో పాటు ఫిబ్రవరి నెల ప్రారంభమై రోజులు గడుస్తున్న జీతాలు ఇవ్వడం లేదు.దీంతో సిబ్బంది ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు.సంక్రాంతి పండుగకి కూడా జీతాలు వేయకపోవడంతో పండుగ పూట పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికులంతా జీతాలపై ఆధారపడి బతికే కుటుంబాలు కావడంతోఇండ్లు గడవడానికి కిరాణం షాపులలో తెలిసిన వారి వద్ద అప్పులు చేయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.షాపులలో తీసుకొచ్చిన సామాను అయిపోయే మళ్లీ షాప్‌లోకి వెళ్లాలంటే డబ్బులు లేక ఎంతోమంది కార్మికులు షాపులకు వెళ్లలేక పస్తులతోనే కాలం గడుపుతున్న పరిస్థితులు వార్డులను శుభ్రం చేసి గ్రామాన్ని పరిశుభ్రతంగా ఉంచే కార్మికులకు జీతాలు మాత్రం ఇవ్వరు.అమవాస్యపున్నమికి వచ్చే వారికి మాత్రం జీతాలు రూ.వేలల్లో ఉంటాయి.వాళ్లకు మాత్రం ప్రతినెలా 5న జీతాలు వాళ్ల ఖాతాలో ఉంటాయి. కార్మికులు పొద్దు పొడవక ముందు నుండి ప్రారంభమై సాయంత్రం వరకువెట్టి చేస్తూ వాడలను శుభ్రం చేస్తూ గ్రామాన్ని పరిశుభ్రతంగా ఉంచే కార్మికులకు మాత్రం జీతాలు ఉండవు

నవంబర్, డిసెంబర్, జనవరితో కలుపుకొని మూడు నెలల జీవితంలో కనీసం రెండు నెలల జీతం వేసిన కార్మికుల కొంత చేయి తిరిగేదని వాపోతున్నారు.కార్మికులకు మున్సిపాలిటీలో చేసే పని తప్ప బయట వేరే పని చేసుకునే అవకాశం కూడా లేదు.ఉదయం 4 గంటలకు వీధుల్లో చేరితే సాయంత్రం వరకు ఇంటికి వెళ్లలేని పరిస్థితి.పూర్తిగా మున్సిపాలిటీ జీతం పైనే ఆధారపడడంతో ఇండ్లు గడవడం కష్టంగా మారింది.కిరాణా షాపులలో రెండు నెలలుగా బాకీ పెడుతుండడంతో ఉద్దర కూడా ఇవ్వడం లేదు.మున్సిపల్ కేంద్రమైన పోచంపల్లి విలీన గ్రామాలు ముక్తాపూర్,రేవనపల్లి కలుపుకొని 13 వార్డులు మొత్తం56 మంది సిబ్బంది పనిచేస్తున్నారు.సుమారు రూ.8.85 లక్షల ప్రతినెలా కార్మికులకు చెల్లించాల్సి ఉంటుంది.జీతాలను ఎక్కువగా ప్రతినెలా వచ్చే పట్టణ ప్రగతి నిధులు సాధారణ నిధుల నుంచి చెల్లిస్తున్నారు.ఆస్తిపన్నులు పెండింగ్‌లో ఉన్న నల్లాబిల్లులు కూడా ప్రస్తుతం సిబ్బంది ముమ్మరంగా వసూలు చేస్తున్నారు. బిల్లులు చెల్లించని ఎడల నల్లాకలెక్షన్లు కట్ చేస్తామని చెబుతూ ప్రజల నుండి బలవంతంగా వసూలు చేస్తున్నారు. కార్మికులకు మాత్రం జీతాలు చెల్లించడం లేదు.ఇప్పటికే రెండు నెలలుగా కిరాణా షాపులలో నిత్యావసర సరుకులకు ఉద్దెర పెట్టడంతోజీతాలు ఇంకా ఆలస్యం అవుతుండడంతో అప్పు పుట్టే పరిస్థితి కూడా లేదని కార్మికులు వాపోతున్నారు. జనవరి నెల కూడా ముగియడంతో నవంబర్, డిసెంబర్, జనవరినెలల జీతం ఇవ్వాలని సిబ్బంది కోరుతున్నారు

**జీతాలు లేకుంటే జీవితాలు గడిపేదెలా**
**సీఐటీయూ నాయకులు-మంచాల మధు**



నిత్యం మున్సిపల్ పరిధిలో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులకు మూడు నెలలుగా వేతనాలు చెల్లించడం లేదని, ఎన్నిసార్లు కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి ధర్నా చేసిన ఫలితం లేకుండా పోయింది.వారికి ఇంతవరకు వేతనాలు చెల్లించలేదు.వేతనాలు రాకుండా మూడు నెలలుగా కార్మికులతో వెట్టి చేయించుకుంటూ అధికారులు, ప్రజాప్రతినిధులు కాలమెళ్లదీస్తు న్నారు.కార్మికుల వేతనాలు చెల్లించాలని అడిగితే తగిన బడ్జెట్ లేదని వేతనాలు ఇవ్వడం కుదరదని అంటున్నారు. మూడు నెలలు నుండి జీతాలు లేక కార్మికులు అప్పు చేసి కుటుంబాలను పోషించుకుంటూ ఉదయాన్నే నాలుగు గంటల వరకు రోడ్డు మీదికి చేరుకొని రోడ్డులలో చెత్తాచెదారం,డ్రయినేజీలను శుభ్రం చేస్తూ పోచంపల్లి కేంద్రాన్ని శుభ్రంగా ఉంచడంలో ముఖ్యంగా కీలకపాత్ర మున్సిపల్ కార్మికులే పోషిస్తున్నారు.ప్రతినెలా 5 వ తేదీ వేతనాలు చెల్లించాల్సిందే.అనేకసార్లు మున్సిపల్ కమిషనర్‌కు వారి సమస్యలు పైన వినతి పత్రాలు ఇచ్చినా బడ్జెట్ లేదని సాకుతో నిర్లక్ష్యంగా కార్మికులకు వేతనాలు చెల్లించకుండా వారితో పని చేయిస్తున్నారు.



## ఎస్సై కానిస్టేబుల్ పోటీ పరీక్షలకు శిక్షణ

**నవతెలంగాణ-ఆలేరుటౌన్**

మండలకేంద్రంలో ఆదివారం ఎస్ఐ, కానిస్టేబుల్ పోటీ పరీక్షలకు ఆలేర్ అవుట్‌డోర్ స్టేడియంలో రికార్డ్ క్రికెట్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి, ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్షులు, పీఈటీ పూల నాగయ్య ఆధ్వర్యంలో శిక్షణ పొందుతున్న రెండవ బ్యాచ్ అభ్యర్థులకు పలు సూచనలు ఇస్తూ శిక్షణ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పోటీ పరీక్షలకు హాజరయ్యే యువకులు పాల్గొన్నారు.



## ఘనంగా పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**నవతెలంగాణ-ఆలేరురూరల్**

ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో సిద్దార్థ హైస్కూల్‌లో 2002-2003లో పదవ తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ 20 ఏండ్ల అనంతరం పాఠశాలలో చదివిన స్నేహితులు అందరూ ఒక దగ్గరగా చేరుకొని ఆనాటి జ్ఞాపకాలు అనుభూతులు నెమరేసుకున్నారు.అనంతరం గురువులను శాలువాతో ఘనంగా సన్మానించారు.తదుపరి సహపంకి భోజనాలు చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధు, ఉపాధ్యాయులు సుబ్బరాజు షాదుల్లా, భాస్కర్,విద్యార్థులు మాధురి,రజని, అనురాధ, లక్ష్మీకాంత్, మహేందర్, భాస్కర్,అమరేందర్ తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ జెండా ఆవిష్కరణ

**నవతెలంగాణ-భువనగిరి**

భువనగిరి మున్సిపాలిటీ 33వ వార్డు విద్యానగర్‌లో బీఆర్ఎస్ జెండాను ఎమ్మెలే పైళ్ల శేఖర్‌రెడ్డి ఆదివారం ఆవిష్కరించారు.అనంతరం పైళ్ల ఫౌండేషన్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన వాటర్ ఫిల్టర్‌ప్లాంట్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ డాక్టర్ జడల అమరేందర్‌గౌడ్, రైతు సమన్వయ సమితి జిల్లాకోఆర్డినేటర్ కొలుపుల అమరేందర్, మున్సిపల్ చైర్మెన్ ఎన్నబోయిన ఆంజనేయులు, మార్కెట్ కమిటీచైర్మెన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి,పీఏసీఎస్ చైర్మెన్ నోముల పరమేశ్వర్‌రెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్‌కుమార్, స్థానిక 33వ కౌన్సిలర్ అవంచిక క్రాంతి, బీఆర్ఎస్ పట్టణ ప్రధానకార్యదర్శి రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు గోమారి సుధాకర్‌రెడ్డి, గంటేపాక జంగయ్య, తుమ్మలపాండు, మందులవెంకటయ్య, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## భువనగిరిఖిల్లాను సందర్శించిన విద్యార్థులు

**నవతెలంగాణ-భువనగిరి**

హిందూస్తాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆక్టివిటీలో భాగంగా హైదరాబాద్ పీరజాదిగూడలోని కృష్ణవేణి హైస్కూల్ పాఠశాల విద్యార్థులు ఆదివారం భువనగిరిఖిల్లాను సందర్శించారు.ఖిల్లాపై ట్రెక్కింగ్ నిర్వహించారు.భువనగిరి కోట, కట్టడాలు, ప్రాకార గోడలను తిలకించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ వైకుంఠం కవిత, స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా ఆర్గనైజింగ్ కమిషనర్ కర్రు.స్నేహిత్, పాఠశాల, స్కౌట్స్ అండ్ గైడ్స్ యాజమాన్యం పాల్గొన్నారు.

## హాత్ సే హాత్ జోడోయాత్ర విజయవంతం కోసం పాదయాత్ర

**నవతెలంగాణ-ఆలేరుటౌన్**

రాహుల్‌గాంధీ దేశ ప్రజలను ఏకం చేయడంకోసం కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు చేపట్టిన భారత్ జోడో యాత్ర సందేశాన్ని గడప గడపకు చేర్చేందుకు చేపట్టే పాదయాత్ర, ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త హాజరై విజయవంతం చేయాలని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి బీర్ల ఐలయ్య ఆదివారం ఒక ప్రకటనలో కోరారు.ఆరవ తేదీ ఉదయం 8 గంటలకు గుండాల మండలం వస్తకొండూరు గ్రామంలో కాంగ్రెస్ హాత్ సే హాత్ పాదయాత్ర ప్రారంభమవుతుందన్నారు. వస్తకొండూరు,పెద్దపాడిశాల,తూర్కలషాపురం,వంగాల గ్రామాలలో పాదయాత్ర జరుగుతుందన్నారు.

## కార్మిక మంత్రి రాయబార కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

**నవతెలంగాణ-రామన్నపేట**

పెయింటింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో ఈ నెల 7వ తేదిన రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి ఇంటికి కార్మికులు నిర్వహించే రాయభార కార్యక్రమం జయప్రదం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గొరిగె సోములు పిలుపునిచ్చారు .స్థానిక కేజేభవన్‌లో పెయింటింగ్ కార్మిక సంఘం మండల కమిటీ సమావేశం ఆదివారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవననిర్మాణ కార్మికుల సంక్షేమానికి కేటాయించే నిధులను సక్రమంగా ఖర్చు చేయాలన్నారు.ప్రతికార్మికునికి ద్విచక్రవాహనం అందించి పెరిగిన స్టీల్, సిమేంట్ ధరలను తగ్గించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో మంత్రికి రాయభార కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తెల్ల శంకర్, మండల కార్యదర్శి గడ్డం యాదగిరి, సుమన్, సురేష్,తెల్లప్రసాద్,చౌదరి, మేడి మల్లేష్, చింతల వెంకటయ్య, కందులఅశోక్, ఇలియాజ్, ఇరియాస్, ఎండి అజాస్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి



**నవతెలంగాణ-బీబీనగర్**

యువత క్రీడ నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు.ఆదివారం ఎంపీపీ యెర్కల సుధాకర్‌గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మండల స్థాయి క్రికెట్‌పోటీలను మండలంలోని రాయరావుపేట గ్రామంలో ఆయన ప్రారంభించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ యువకుల్లో క్రీడా నైపుణ్యాన్ని వెలికితీయడం కోసం పోటీలు నిర్వహించిన సుధాకర్‌గౌడ్‌ను అభినందించారు. నేటి సమాజంలో యువత సెల్‌ఫోన్లకు, ఇతరత్రా చెడు అలవాట్లకు బానిసలు కాకుండా క్రీడలపై మొగ్గుచూపాలని కోరారు.క్రీడలతో మానసిక ప్రశాంతత కలుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ వాకిటి గణేష్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డి,ఎంపీటీసీ యెర్కల విజయలక్ష్మి పాండురంగంగౌడ్, సర్పంచ్ బొర్ర సంతోష రమేష్, సింగిల్‌విండో డైరెక్టర్ సంకురినాగరాజ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుర్కంటిసుధాకర్‌రెడ్డి, చీరఐలయ్య, సర్పంచులు ప్రేమలత సుభాష్‌రెడ్డి, గణేష్‌యాదవ్, అరిగె సుదర్శన్, మొరిగాడి బాలమల్లేష్‌గౌడ్, దేవరకొండ వేణుగోపాల్, జయమ్మ, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణకు నిధులు మంజూరు చేయడం హర్షణీయం

**నవతెలంగాణ-రామన్నపేట**



రామన్నపేట పట్టణపరిధిలో రోడ్డు విస్తరణ చేయడంతో పాటు డివైడర్ నిర్మాణం, సెంటర్ లైటింగ్ ఏర్పాటుకు ముఖ్యమంత్రి కేసీఆర్ నిధులు మంజూరు చేయడం పట్ల బీఆర్ఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య చిత్రపటాలకు సుభాష్‌సెంటర్‌లో ఆదివారం ఆపార్టీ పట్టణ అధ్యక్షుడు పోతరాజు సాయికుమార్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మందడి ఉదయ్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం, పట్టణ కార్యదర్శి జాడ సంతోష్, పీఏసీఎస్‌చైర్మెన్ నంద్యాల భిక్షంరెడ్డి, మార్కెట్ వైస్‌చైర్మెన్ కంభంపాటి శ్రీనివాస్, నాయకులు నీల దయాకర్, అంతటి రమేష్, బదుల రమేష్, ఎండీ ఆమీర్, పొడిచేడు కిషన్, మీర్జాఇనాయత్‌బేగ్, బొడ్డు అల్లయ్య, గంగాపురంయాదయ్య, ఎండి అస్లాంబేగ్, ఎండి నాసర్, ఎండి జహీరా బేగం, ఆముదలక్ష్మణ్, సల్ల సత్యప్రకాష్, రాఘవ, అనంతకుమార్, భూపతినర్సింహ, జాల అమరేందర్‌రెడ్డి, కల్లూరి నరేష్, నోములశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## భారత్ జోడోయాత్రను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



**నవతెలంగాణ-మోత్కూర్**

రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రను హాత్ సే హాత్ జోడో యాత్ర ద్వారా కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని యూత్ కాంగ్రెస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు బైర్ శైలేందర్‌గౌడ్ కోరారు.తుంగతుర్తి నియోజకవర్గంలో చేపట్టే హాత్ సే హాత్ జోడో యాత్రపై ఆదివారం మోత్కూర్‌లో యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం నియోజకవర్గంలోని తుంగతుర్తి టౌన్ నుంచి యాత్ర మొదలవుతుందన్నారు.యాత్ర ద్వారా గడపగడపను తట్టి ప్రజల మనస్సు గెలవాలన్నారు.రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపునకు యాత్ర తొలిమెట్టు అవుతుందన్నారు.ప్రతి గ్రామం నుంచి కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కారుపోతుల వెంకన్నగౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు మందులసురేష్, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కార్యదర్శి బండారు ప్రశాంత్‌రెడ్డి, మండల అధ్యక్షుడు నిమ్మల శ్రీనుయాదవ్, యూత్ కాంగ్రెస్ మండల నాయకులు అవిశెట్టి కిరణ్ యాదవ్, గుండు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## అవకాశమిస్తే..అభివృద్ధి చేసి చూపిస్తా

**నవతెలంగాణ-ఆలేరురూరల్**



రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో అవకాశం ఇస్తే ఇంకా అభివృద్ధి చేసి చూపిస్తానని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య అన్నారు.ఆదివారం మండలంలోని పటేల్‌గూడెం గ్రామంలో బీర్ల ఫౌండేషన్ సౌజన్యంతో వాటర్ ప్లాంట్ ప్రారంభించారు.ముందుగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేకపూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గంలో సుమారు 150 గ్రామాలకు వాటర్‌ప్లాంట్లు ఏర్పాటు చేశామని తెలిపారు.కరోనా సమయంలో ప్రతి ఇంటికి బియ్యం, కూరగాయలు,నిత్యావసర సరుకులు అందుబాటులో ఉంచామన్నారు.నియోజకవర్గంలో నాలుగు అంబులెన్స్ ఏర్పాటు చేసి సేవలు అందిస్తున్నామని తెలిపారు.ప్రతి గ్రామంలో వాటర్‌ప్లాంట్‌తో పాటు వాటర్ క్యాన్లు అందజేస్తామని,నేను రాజకీయ నాయకుడిగా కాకుండా మీకు సేవకుడిగా పని చేస్తామని పేర్కొన్నారు. అనంతరం గ్రామస్తులు ఐలయ్యను గజమాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పులగం పద్మ యాదిరెడ్డి, ఎంపీటీసీ ఆరే ప్రశాంత్‌గౌడ్, ఉపసర్పంచ్ బంద్రు లక్ష్మి ఆంజనేయులు,మండల అధ్యక్షుడు వెంకటేశ్వర రాజు, ఎన్ఎస్‌యూఐ మండల ప్రెసిడెంట్ సుంకరి విక్రమ్, గ్రామఅధ్యక్షుడు జహంగీర్, పార్టీ నాయకులు కందడి శేఖర్‌రెడ్డి, ప్రకాశ్‌రెడ్డి, కాల్వ నర్సిరెడ్డి, గ్యార రమేశ్, సురేష్, శ్రీకాంత్, శివశంకర్ పాల్గొన్నారు.



## రైతు కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

**నవతెలంగాణ-భువనగిరిరూరల్**

మండలపరిధిలోని వీరవెల్లి గ్రామానికి చెందిన రైతు అనపర్తి మల్లయ్య (70) ఆదివారం అనారోగ్యంతో మృతి చెందాడు.మృతుని కుటుంబానికి చందుపట్ల బ్యాంకు నుంచి రూ.30 వేలను ఆ బ్యాంకు చైర్మెన్ మందడి లక్ష్మీనర్సింహారెడ్డి అందజేశారు.ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు ఎలిమినేటి మల్లారెడ్డి,సంఘం డైరెక్టర్లు తోటకూరి శంకరయ్య, చింతల వెంకట్‌రెడ్డి, నల్లలక్ష్మి, సంఘం సిబ్బంది సీఈఓ దంతూరి నర్సింహ, గుర్రం నాగరాజు, గాజరాజు సత్తయ్య సభ్యులు, రైతులు పాల్గొన్నారు.



## నగర సంకీర్తన ఐకమత్యాన్ని పెంపొందిస్తుంది

**నవతెలంగాణ-ఆలేరుటౌన్**

పట్టణంలో నిర్వహిస్తున్న నగర సంకీర్తన ప్రజల ఐక్యమత్యాన్ని పెంపొందిస్తున్నదని శ్రీ లక్ష్మీ గోదారంగనాయక స్వామి ఆలయ ప్రధాన అర్చకులు మంగళగిరి శేషగిరి, మంగళగిరి వరదరాజుల అన్నారు. మండలకేంద్రంలో ఆదివారం పట్టణంలో వివిధ కాలనీలలో నిర్వహిస్తున్న నగర సంకీర్తన కార్యక్రమానికి ప్రజల నుండి అపూర్వ స్పందన లభిస్తుందన్నారు.నగర సంకీర్తన ఆలయం నుండి ప్రారంభమై నిర్వహిస్తుండగా ప్రజలు హారతులతో స్వాగతం పలుకుతున్నారన్నారు.సిల్క్ నగర్, మార్కండేయ కాలనీ, కేపీరోడ్ నగర సంకీర్తన నిర్వహించామన్నారు.పట్టణంలోని హైదరాబాద్ వరంగల్ మెయిన్ రోడ్డుపై నిర్వహించడం జరుగుతుందన్నారు.ప్రజల అధిక సంఖ్యలో హాజరు కావాలన్నారు.ఈ కార్యక్రమంలో పత్తి సతీష్, నంద గంగేష్, పాషకాంటి కృష్ణ, బెల్దే హనుమంతు, సోమాశెట్టి చిన్న వెంకటేష్ , రమేష్, ఉపేందర్ పాల్గొన్నారు.



## సురేంద్రపురి క్షేత్రం లోగోను ఆవిష్కరించిన కలెక్టర్

**నవతెలంగాణ-భువనగిరిరూరల్**

భువనగిరి మండలపరిధిలోని వడాయిగూడెం గ్రామంలో గల సురేంద్రపురి గ్రామంలో గల ప్రధానద్వారాన్ని ఆదివారం ఉదయం కలెక్టర్ పమేలా సత్పతి ఆవిష్కరించారు.అనంతరం సురేంద్రపురి లోగోను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో సురేంద్రపురి ఎండి కుందా ప్రతిభ, విశ్రాంత ఐఏఎస్ బి. లక్ష్మీకాంతం పాల్గొన్నారు.



## క్రీడలు క్రమశిక్షణకు దోహదం

**నవతెలంగాణ-బీబీనగర్**

క్రీడలు క్రమశిక్షణకు, దేహదారుడ్యానికి ఎంతో తోడ్పడుతాయని బిజెపి జిల్లా అధ్యక్షులు పీవీ శ్యాంసుందర్రావు అన్నారు, ఆదివారం నాడు మండలంలోని జంపల్లి గ్రామ పరిధిలో మిషన్ తండాలో యూత్ మిత్ర సేవాదళ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన క్రికెట్ టోర్నమెంట్ను ఆయన ప్రారంభించినారు, సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని యువత కలిసికట్టుగా క్రీడలని నిర్వహించుకోవడం సంతోషకరమని అన్నారు, యువత క్రీడల్లో రాణించి గ్రామానికి మంచి పేరు ప్రతిష్టలు తేవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువ మోర్చా కోశాధికారి అంబటి తరుణ్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అశోక్ మండల, అధ్యక్షులు జంగారెడ్డి,యవమోర్చా జిల్లా ఉపాధ్యక్షులు పొట్ట నవీన్ నాయకులు దేవరుప్పల శ్రీధర్, గణేష్, వెంపటి సుదర్శన్, సత్యనారాయణ, పాదం వినయ్, పెంచికల సాయి, ఆకుల సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

**నవతెలంగాణ-ఆలేరుటౌన్**




ఆలేరు రామకృష్ణ విద్యాలయంలో ఆదివారం స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు వివిధ హోదాల్లో తమ ప్రతిభను కనబరిచారు. పాఠాలు చక్కగా బోధించారు. విద్యాశాఖ మంత్రిగా బి.హరిప్రసాద్, ఎమ్మెల్యేగా ఎం.మహేశ్, కలెక్టర్‌గా ఎం.సందీప్, డీఈఓగా ఎ.లహరి,ఎంఈఓగా డి.అర్చన, వి.రాకేష్, ఉపాధ్యాయులుగా ఆకాశ్, ఆర్.సాయితేజ, జె.దినేశ్, కె.ఉష, ఎం.రోహిణి, ఆర్.మౌనిక, ఎస్.సంజన, వి.నందిత, ఎం.నవ్య, రవళి, వినీల, వెన్నెల, మహాలక్ష్మి, జె.నవ్య, మకరజ్యోతి, సాయిగణేశ్, నీరజ్, సిద్ధార్థ, పవన్, విజయ్, అజయ్, ఉదయ్, వెంకటేశ్, నవీన్, రామదుర్గారావు వ్యవహరించారు.ప్రధానాచార్య బండిరాజుల శంకర్ మరియు ఉపాధ్యాయ బృందం వారిని అభినందించారు.విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

## సీసీరోడ్డు నిర్మాణపనులు పూర్తి చేయాలి

**నవతెలంగాణ-ఆలేరుటౌన్**

పట్టణంలో అసంతృప్తిగా పేరుకుపోయిన సీసీరోడ్డు నిర్మాణపనులను వెంటనే పూర్తి చేయాలని గణేష్ నగర్ కాలనీకి చెందిన కొప్పు ఉమేష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.సీసీ రోడ్లు వేసేందుకు మట్టి తవ్వి వదిలేశారని పేర్కొన్నారు.వృద్ధులకు, కాలనీవాసులకు, మట్టితోడడం కారణంగా నడవడానికి ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు.మున్సిపల్ అధికారులు వెంటనే సీసీరోడ్డు నిర్మాణ పనులను జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.

## చిన్నారులను ఆశీర్వదించిన సీపీఐ(ఎం) నాయకులు

**నవతెలంగాణ-రామన్నపేట**

మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన సీపీఐ(ఎం) నాయకులు సిల్వరు పాండు కుమార్తె సాక్షి, కుమారుడు రితీష్ ల యొక్క నూతన పట్టువస్త్రధారణ ఆదివారం జరిగింది.సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేక అశోక్‌రెడ్డి, ఎంపీటీసీ బడుగు రమేష్, నాయకులు మామిడి వెంకటరెడ్డి,బల్గూరి అంజయ్య, అంబటి మల్లారెడ్డి, దాడి మల్లారెడ్డి, ఏళ్ల సంతోష్‌రెడ్డి, సిల్వర్ రమేష్ పాల్గొని ఆశీర్వదించారు.

## కాటమయ్యకు పలువురి ఘననివాళి

**నవతెలంగాణ-ఆలేరుటౌన్**

ఆలేరు మున్సిపల్ పరిధిలోని 11 వార్డుకు చెందిన గౌడసంఘం మాజీ అధ్యక్షులు, కోఆప్షన్ సభ్యులు మొరిగాడి కాటమయ్య అనారోగ్యంతో మృతి చెందగా పట్టణంలోని పలువురు ప్రముఖులు ఆదివారం పూలమాలలేసి నివాళు లర్పించారు. మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు.కుటుంబసభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో ఆలేరు మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య, కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు ఘనగాని శంకర్‌గౌడ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్‌గౌడ్,మాజీ సర్పంచ్ దాసి సంతోష్, యాదాద్రి భువనగిరి జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ ఆడెపు బాలస్వామి, బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి పత్తి వెంకటేష్, దయ్యాలసంపత్, ఆలేటి అజయ్ 4 వార్డ్ అధ్యక్షులు సీస సత్తయ్యగౌడ్, కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం డైరెక్టర్లు పాల్గొన్నారు.

**ఆర్థికసాయం అందజేత**

**నవతెలంగాణ-ఆలేరురూరల్**

ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో బాదిని ఉప్పలమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా వాళ్ల కుమారుడు సాగర్ స్నేహితులు 2003-2004 పదవ తరగతి చదివిన విద్యార్థులు స్నేహభావంతో వారిని పరామర్శించారు.రూ.10వేల ఆర్థికసహాయం స్నేహితుడికి అందజేశారు.ఈ కార్యక్రమంలో నెరల రాజు,నీరిరాజు శిధిరాజు, రాజబోయిన సోమరాజు,దాసరి కృష్ణ,చంద్రశేఖర్,జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

## రజకబంధును అమలు చేయాలి

**నవతెలంగాణ-బొమ్మలరామారం**

రజక వృత్తిదారులందరికీ రజకబంధును అమలు చేయాలని తూముకుంట గణేష్ అన్నారు.మండలంలోని మర్యాల గ్రామంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో సంఘం అధ్యక్షులు తూముకుంట గణేష్ మాట్లాడారు.రజక వృత్తిదారులందరికీ రజకబంధు అమలు చేయాలని, రజక వృత్తిదారులను ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు వడ్లకొండ రమేష్, ప్రధాన కార్యదర్శిఅనిల్, కార్యదర్శి సాయి, కోశాధికారి భాస్కర్,నాయకులు సుదర్శన్, కేశనాగులు, మధు, మల్లేష్, రమేష్, భిక్షపతి, రామ్‌లక్ష్మణ్, శ్రీకాంత్, వినోద్, బాబు, ఉపేందర్, వినయ్, ఈశ్వర్ పాల్గొన్నారు.

## వినియోగదారుల మన్ననలు పొందాలి

**నవతెలంగాణ-చివ్వెంల**



వినియోగదారులకు నాణ్యమైన ఆహారాన్ని అందించి వినియోగదారుల మన్ననలు పొందాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జూలకంటి జీవన్‌రెడ్డి అన్నారు.ఆదివారం వట్టి ఖమ్మం పహాడ్ క్రాస్ రోడ్డువద్ద ఏర్పాటు చేసిన రామన్నహోటల్‌ను ప్రారంభించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో హోటల్ నిర్వాహకులు కాసుల రాము, సర్పంచులు పుట్టగురువేందర్, అనిల్‌నాయక్, కలకొండ శ్యాంసన్, రావిచెట్టుసత్యం, ఎల్కు కృష్ణారెడ్డి, పబ్బు సైదులు, శ్రీను, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ భృతి ఇవ్వాలి

**నవతెలంగాణ-ఆత్మకూరుఎస్**

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలకు యువతకిచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో విఫలమయ్యాయని,వెంటనే నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి చెల్లించాలని ప్రగతిశీల యువజన సంఘం మండల కమిటీ అధ్యక్షులు ఇరుగు నరేష్ డిమాండ్ చేశారు. ఆదివారం మండలపరిధిలో ని బొప్పారం గ్రామంలో జరిగిన సమావేశం నిర్వహించారు.అనంతరం మండలకమిటీ ఎన్నుకున్నారు. మండలకమిటీ ఉపాధ్యక్షులుగా పోతురాజు ప్రతాప్, ప్రధాన కార్యదర్శిగా కలంచర్ల శ్రీను, సహాయ కార్యదర్శిగా దడిగెల లింగయ్య, కోశాధికారిగా దామెర శ్రీను,సభ్యులుగా కలంచర్ల ఎల్లయ్య, కుంటరవి, గడ్డం వేణు,దారమళ్ల నగేష్ ఎన్నుకున్నారు.

# గ్రామాల సమగ్రాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం



**• ఎమ్మెల్యే గాదరికిశోర్‌కుమార్**

**నవతెలంగాణ-మోత్కూర్**

గ్రామాల సమగ్రాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని, సీఎం కేసీఆర్ గ్రామాల అభివృద్ధికి అధిక నిధులు కేటాయిస్తూ పెద్దపీట వేస్తున్నారని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. మండలంలోని దత్తప్పగూడెంలో ఆరోగ్య ఉపకేంద్రం, బీసీ కమ్యూనిటీ హాల్, రూ.25 లక్షలతో సీసీ రోడ్లను ప్రారంభించి,రూ.10లక్షలతో నిర్మించనున్న ఎస్సీ కమ్యూనిటీ హాల్, రూ.10లక్షలతో నిర్మించనున్న పశువైద్యశాల నిర్మాణపనులకు రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మెన్ కంచర్ల రామకృష్ణారెడ్డితో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు.అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు.తెలంగాణలో అమలు జరుగుతున్న పథకాలు దేశంలో ఏ రాష్ట్రంలోనూ అమలు జరగడం లేదన్నారు. దేశంలోని రైతులకు 24గంటల ఉచిత విద్యుత్ అందిస్తే రూ. ఒక లక్షా 45 వేల కోట్లు ఖర్చవుతాయని, కేంద్రం రైతులకు కావాల్సిన విద్యుత్ ఇవ్వకుండా బడాబాబులకు 10 లక్షల కోట్ల అప్పులు మాఫీ చేసిందని విమర్శించారు. రైతు బంధు అమలుకు ప్రభుత్వం ఏటా రూ.15,500కోట్లు ఖర్చు చేస్తుందని తెలిపారు. మోత్కూరు ప్రాంత రైతాంగానికి సాగు నీటి కోసం గోదావరి జలాలను తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. బస్వాపూర్ పూర్తి అయిన వెంటనే బునాదిగాని కాల్వకు బస్వాపురం ప్రాజెక్టును అనుసంధానం చేయడం ద్వారా మోత్కూరు ప్రాంతానికి గోదావరి జలాలు వస్తాయని తెలిపారు. దత్తప్పగూడెంలో ఇప్పటివరకు పంచాయితీ రాజ్ శాఖనుండి రూ.4.50కోట్ల నిధులతో వివిధ అభివృద్ధి పనులు జరిగాయని, గ్రామంలో మిషన్ కాకతీయలో చెరువుల అభివృద్ధికి రూ.50లక్షలు, మిషన్ భగీరథకు రూ.1.50 కోట్లు, 72లక్షతో గొర్రెలు పంపిణీ, 8మంది రైతులకు రైతు భీమా, 354మంది పింఛన్ దారులకునెలకు రూ.8.37లక్షలు, 684మంది రైతులకు రైతుబంధు ద్వారా 5.50 కోట్లు అందిస్తున్నట్లు తెలిపారు. దత్తప్పగూడెంలో గ్రంథాలయం ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. తొలుత అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసిన నివాళులర్పించారు. పార్టీ ఇన్సూరెన్స్, సీఎం సహాయ నిధి చెక్కులను లబ్దిదారులకు అందజేశారు.బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బండి వెంకటేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మెన్ కంచర్ల రామకృష్ణారెడ్డి, సమితి మాజీ అధ్యక్షులు కంచర్ల శంకర్‌రెడ్డి, మార్కెట్ చైర్మెన్ కొణతం యాకుబ్‌రెడ్డి, సింగిల్విండో చైర్మెన్ కంచర్ల అశోక్‌రెడ్డి, సర్పంచ్ ఎలుగుశోభ, ఎంపీటీసీ కవరం లక్ష్మణాచారి, నార్మాక్స్ డైరెక్టర్ రచ్చ లక్ష్మీ నర్సింహ్మారెడ్డి, రైతుబంధు మండల కోఆర్డినేటర్ కొండా సోమలు, టీపిరెడ్డి మేఘారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్, కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గిరగాని శ్రీను, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు బొడ్డుపల్లి కల్యాణ్‌చక్రవర్తి, గజ్జి మల్లేషం, సర్పంచుల ఫోరం మండలఅధ్యక్షుడు రాంపాక నాగయ్య, కోఆప్షన్ సభ్యులు సాజిద్‌పాషా, సింగిల్విండో వైస్‌చైర్మెన్ పేలపూడి వెంకటేశ్వర్లు, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ జిల్లా సభ్యుడు దాసరి తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దగట్టు జాతరలో జరిగిన అవినీతిపై విచారణ చేపట్టాలి

**నవతెలంగాణ-చివ్వెంల**

పెద్దగట్టు లింగమంతుల స్వామి జాతర అవినీతిపై సీబీఐ, ఈడీ ఎంక్వయిరీ చేసి విచారణ చేపట్టాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు.ఆదివారం దురాజ్‌పల్లిలో ఆయన విలేకర్లతో ఆయన మాట్లాడారు.రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా సూర్యాపేట నియోజకవర్గంలో మంత్రి జగదీశ్‌రెడ్డి అవినీతికి పాల్పడు తున్నారని ఆరోపించారు.జాతర పేరుతో కోట్ల రూపాయలు తన అనుచరులకు దోచిపెడుతున్నారని విమర్శించారు.గత మూడు జాతరల సందర్భంగా ప్రభుత్వం విడుదల చేసిన నిధులతో పాటు గుట్టపై వచ్చిన ఆదాయంపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.జాతరలో విద్యుత్ పేరుతో కోట్ల రూపాయలు దుర్వినియోగం చేశారని, విద్యుత్‌పై చేసిన ఖర్చు ఎవరు తింటున్నారో లెక్క చెప్పాలన్నారు.జాతర కాంట్రాక్టులు బీఆర్ఎస్ నాయకులకు కేటాయించి కోట్ల రూపాయల ప్రజాధనంతో అవినీతికి పాల్పడ్డారన్నారని మండి పడ్డారు.మంత్రికి చిత్తశుద్ధి ఉంటే ఇప్పటివరకు విడుదలైన నిధులతో పెద్దగట్టు, ఉండ్రుగొండను టూరిస్ట్ ప్రాంతంగా మార్చే అవకాశాలు ఉన్నట్టు పేర్కొన్నారు.నేడు పెద్దగట్టుకు ఈటెల రాజేందర్ రానున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సలిగంటి వీరేంద్ర, జిల్లా అధికార ప్రతినిధి ఐతగాని జానయ్యగౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు మద్దెబోయినశ్రీనివాస్, జిల్లా నాయకులు వాజిద్‌మీయా, వలపట్ల మహేష్, మీర్ అక్బర్, కొప్పుల క్రాంతి పాల్గొన్నారు.



## రాజకీయపార్టీలకు ఆదర్శంగా బీఆర్ఎస్

**నవతెలంగాణ-తుంగతుర్తి**

కార్యకర్తలను ఆదుకోవడంలో రాజకీయ పార్టీలకు బీఆర్ఎస్ ఆదర్శమని ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ అన్నారు.ఆదివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బీఆర్ఎస్ కార్యకర్తలకు పార్టీ ఇన్సూరెన్స్ చెక్కులు అందజేసి మాట్లాడారు.నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేసిన కార్యకర్తను కాపాడుకోవడంలో బీఆర్ఎస్ రాజకీయ పక్షాలకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు.తుంగతుర్తి మండలపరిధిలోని రావులపల్లి ఎక్స్‌రోడ్డు తండా గుగులోతు సూర్యానాయక్‌కు, కేశవాపురంకు చెందిన మిర్యాల రేణుకకు ఒక్కొక్కరికి రూ.2 లక్షల ప్రమాదబీమా చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో మండలఅధ్యక్షులు తాటికొండ సీతయ్య,డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, వైస్ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలంయాదవ్, జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్, కటకం వెంకటేశ్వర్లు, సర్పంచులు గుగులోత్ వెంకన్న, గుగులోత్ ఈరోజీ, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి సీపీఐ(ఎం) క్యాంపెయిన్

**నవతెలంగాణ-వలిగొండరూరల్**

మండలంలోని వర్కట్‌పల్లి గ్రామంలో ప్రారంభమైన ఇంటింటికి సీపీఐ(ఎం) క్యాంపెయిన్ కార్యక్రమానికి సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు ఆదివారం హాజరయ్యారు. గ్రామంలోని ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలాగా చూస్తామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, మండల కార్యదర్శి సిర్పంగి స్వామి,పీఎన్ఎం జిల్లా కార్యదర్శి ముత్యాలు,మండల కమిటీ సభ్యులు కవిడే సురేష్,శాఖ కార్యదర్శి మెట్టు రవీందర్‌రెడ్డి,నాయకులు రొండి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే

**నవతెలంగాణ-ఆలేరురూరల్**



ఆలేరు మండలం శారాజీపేట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రవి బెజ్జారపు రవి అన్న మల్లయ్య కూతురు పెళ్లి భువనగిరి సాయి కనెవెన్షన్లో జారుగగా ఆ వివాహానికి మాజీ ఎమ్మెల్యే కుడుదుల నగేష్ ఆదివారం హాజరై వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్ర మంలో యాదగిరిగుట్ట నాయకులు మాటూరి బాలయ్య, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వేర్వేరు కుటుంబాలకు బియ్యం పంపిణీ

**నవతెలంగాణ-ఆలేరురూరల్**

ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన అంకిరెడ్డి నర్సయ్య, నంద దీపం లక్ష్మి, బాదిని ఉప్పలమ్మ కుటుంబసభ్యులను బీర్ల ఫౌండేషన్ చైర్మెన్ బీర్ల ఐలయ్య ఆదివారం పరామర్శించారు.ఒక్కో కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ ప్రధాన కార్యదర్శి చాడ రాజు, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి ఇమ్రాన్‌ఖాన్,వర్కింగ్ ప్రెసిడెంట్ సొంటెం మహేష్, ఊదరి ఐలేష్, యాట శ్రీకాంత్,పొట్టి సాయి, బండపల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**నవతెలంగాణ-మోత్కూరు**

కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు బయ్యని చంద్రశేఖర్ అన్నారు.ఆదివారం మోత్కూరు మున్సిపల్ శక్తి కేంద్రాల బూత్ కమిటీ అధ్యక్షుల సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో ప్రధాని నరేంద్రమోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ సామాన్యులందరికీ అందుబాటులో ఉండి మధ్యతరగతి వారికి రాయితీలు కల్పిస్తుందన్నారు. సంక్షేమ రంగాలకు పెద్దపీట వేస్తూ దేశాభివృద్ధికి తోడ్పడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మున్సిపల్ అధ్యక్ష, కార్యదర్శులు బయ్యని రాజు, సజ్జనం మనోహర్, మరాటి అంజయ్య, ఓబీసీ జిల్లా ప్రధానకార్యదర్శి పోచం సోమయ్య, యువమోర్చా జిల్లా కార్యదర్శి చౌల్లేటి నరేష్, నల్లమాసిరెడ్డి, పి.శ్రీనివాస్, ఎడ్లరాము, శివకోటి, సురేష్, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్గ సభ్యుడు కన్నెబోయిన కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సైకిళ్ళు పంపిణీ చేసిన ముదిరెడ్డి రంగారెడ్డి

**నవతెలంగాణ-పెన్‌పహాడ్**

మండల పరిధిలోని మాచారం గ్రామంలో గౌడ వృత్తిలో కొనసాగుతున్న నిత్యం సైకిల్ అవసరమున్న కారింగుల పుల్లయ్యగౌడ్, ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థి భూక్యా రాము నాయక్‌కు ఆదివారం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ముదిరెడ్డి రంగారెడ్డి సైకిళ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాచారం ఎంపీటీసీ నాగు నాయక్, గ్రామ ఉపసర్పంచ్ నాగయ్య నాయక్, మాజీ ఎంపీటీసీ పల్లె సైదులు, మాజీ ఉపసర్పంచ్ బద్రునాయక్, భూక్యా మంగ్య, భూక్యా అనిల్ నాయక్, వీరబోయిన గంగరాజుయాదవ్, కొరివి సతీష్ యాదవ్, బొల్లక సందీప్ యాదవ్, కారింగుల పుల్లయ్య గౌడ్, గ్రామ యువత, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

## ఈతల పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన రామచంద్రనాయక్

**నవతెలంగాణ-చింతపల్లి**

చింతపల్లి మండలం ప్రశాంతపురి తండ గ్రామానికి చెందిన ఇస్లావత్ రామచంద్రనాయక్ హైదరాబాద్ గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో ఆల్ ఇండియా మాస్టర్ గేమ్స్ వారు శనివారం నిర్వహించిన ఈతల పోటీలలో పాల్గొని ఉత్తమ ప్రతిభను కనబరిచారు. పోటీలో పాల్గొన్న మూడు ఈవెంట్లలో రెండు సిల్వర్ మెడల్స్, ఒక కాంస్య పథకాన్ని గెలుచుకున్నారు. ఈ సందర్భంగా చింతపల్లి మండలంలోని మారుమూల చిన్న గ్రామపంచాయతీ అయిన ప్రశాంతిపురి తండా వ్యవసాయ కూలీ పని చేసుకునే వస్రం కుమారుడైన ఇస్లావత్ రామచంద్రనాయక్ ఈ అవార్డులు రావడం మండలానికి, గ్రామానికి ఎంతో గొప్ప పేరని కొనియాడారు. ఈ సందర్భంగా ప్రశాంతపూరితండ గ్రామ సర్పంచ్ బంగారి జగన్ నాయక్, ఉప సర్పంచ్ పరమేష్ నాయక్, గ్రామ పెద్దలు దేశ్యానాయక్, పాండునాయక్, మల్లేష్, లాలసింగ్,లచ్చిరాం, లాలూ, నారాయణ, కిట్టు వినోద్‌కుమార్ తదితరులు అభినందనలు తెలిపారు.

## బీఆర్ అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి భూమిపూజ

**నవతెలంగాణ-మాడుగులపల్లి**

మండలంలోని గజలాపురం గ్రామంలో ఆదివారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంభేడ్కర్ విగ్రహ నిర్మాణ భూమి పూజ శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా గజలాపురం గ్రామ సర్పంచ్ కుక్కముడి చామంతి నర్సింహ, మాడ్గులపల్లి జెడ్పీటీసీ పుల్లెంలా సైదులు, పోలీస్ డిపార్ట్మెంట్ నుండి ఆఫీసర్లు, పూసలపహాడ్ పంచాయతీ చేపురి సత్యం, మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి, జిల్లా అధ్యక్షులు చింతపల్లి బాలక్రిష్ణ, మహిళా నాయకురాలు గాజుల పున్నమ్మ, స్వర్ణక్క,గ్రామ మాజీ సర్పంచులు, బారి కొండయ్య, పొలగాని వెంకటేశ్వర్లు, సింగం ముత్తయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు-పొలగాని సైదులు,ఉగ్గిడి సత్యనారాయణ, అంభేడ్కర్ వాదులు గొట్టెముక్కుల నాగచారి, ఇండ్ల ఉపేందర్, సీనియర్ నాయకులు మద్దిరాల సత్తిరెడ్డి, ఉపేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## టీయూడబ్ల్యూజే మండల కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

**నవతెలంగాణ-డిండి**

తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఐజేయు) డిండి మండల సర్వసభ్య సమావేశం స్థానిక నీటిపారుదల అతిథి గృహంలో ఆదివారం ఆదాబ్ హైదరాబాద్ విలేఖరి జై లింగం, ఆంధ్రజ్యోతి విలేకరి చిర్రా వెంకటరెడ్డి సమక్షంలో నిర్వహించారు. ఈ సమావేశంకు టీయూడబ్ల్యూజే దేవరకొండ డివిజన్ ఇన్‌చార్జి గిరిధర్‌రావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా వంగాల శేఖర్‌రెడ్డి, అధ్యక్షులుగా మహమ్మద్ ఖయ్యూం, ఉపాధ్యక్షులుగా మూడావత్ పర్వతాలు, ప్రధాన కార్యదర్శిగా పేర్ల మహేష్, కార్యదర్శులు కాసుల ఐలేష్ చారి, గుద్దటి సాయిబాబు, కోశాధికారి ఆవుల శేఖర్, ముఖ్య సలహాదారులు చిర్రా వెంకట్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు మూడవత్ సతీష్, కాంపల్లి హుస్సేన్, బుశిపాక చంద్రయ్య, ముడి లింగమయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## పాస్టర్ సొలోమోను మృతి బాధాకరం


**నవతెలంగాణ-కొండమల్లేపల్లి**

పట్టణంలో గత 50 సంవత్సరాలుగా క్రైస్తవులకు సేవలు అందించిన సోలోమోను పాస్టర్ మృతి బాధాకరమని కొండమల్లేపల్లి సర్పంచ్ కుంభం శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఆదివారం దేవరకొండ రోడ్‌లో చర్చిలో సోలోమోను మృతదేహానికి పూలమాలు వేసి ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవస్థాపకులు మినిస్ట్రీస్ హెడ్ వాట్, సుశీల, పాస్టర్ సామేలు, రంజిత్, దేవకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## బాలసాహితీ వేత్తకు సన్మానం

**నవతెలంగాణ-చండూర్**

చండూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి తెలంగాణ సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాదులో జరిగిన తెలంగాణ బాల సాహిత్య సమ్మేళనం సమావేశంలో ఘనంగా సన్మానించారు. బాల సాహిత్యానికి బుచ్చిరెడ్డి చేస్తున్న సేవకుగాను ప్రముఖ బాల సాహితి వేత్త డాక్టర్ పత్తిపాక మోహన్, తెలంగాణ సారస్వత పరిషత్ కార్యదర్శి డాక్టర్ చెన్నయ్యతో సన్మానం అందుకున్నారు. బుచ్చిరెడ్డి గత 15 సంవత్సరాలుగా బాల సాహిత్యంలో కథలు



గేయాలు రాస్తున్నారు. ఈ కార్యక్రమంలో సారస్వత పరిషత్ అధ్యక్షులు ఎల్లూరి శివారెడ్డి, తెలంగాణ ప్రభుత్వ సలహాదారులు రమణాచారి, వేదాంతం సూరి, పైడిమర్రి రామకృష్ణ, వీఆర్.శర్మ గర్వల్లి అశోక్, ఉండ్రాల రాజేశం, జయప్రకాశ్, అమ్మిన శ్రీనివాస రాజు, సునంద, దాసోజు పద్మావతి, గుండ్ల క్రాంతికృష్ణ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. బుచ్చిరెడ్డిని సన్మానించడం పట్ల ఉపాధ్యాయులు, కవులు, రచయితలు, సంతోషం వ్యక్తం చేశారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

**నవతెలంగాణ-మర్రిగూడ**

మండలంలోని సరంపేట,లెంకలపల్లి, గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆదివారం శంకుస్థాపన చేశారు.సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాకే తెలంగాణలో పల్లె నుంచి పట్టణ వరకు అభివృద్ధి శరవేగంగా ముందుకు కొనసాగుతుందని అన్నారు.ఈ ప్రాంతం వాడిగా మునుగోడు అభివృద్ధే లక్ష్యంగా ముందుకు కొనసాగుతానని,మునుగోడు ఉప ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి కెసిఆర్, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్, జిల్లా మంత్రి జగదీశ్వర్ రెడ్డి, సహకారంతో పూర్తి చేయించే బాధ్యత తనది అని ప్రజలకు భరోసా ఇచ్చారు.బిఆర్ఎస్ అంటేనే మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెండు మోహన్ రెడ్డి, జెడ్పిటిసి పాశం సురేందర్ రెడ్డి, మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దంటు జగదీశ్వర్, మాజీ ఎంపీపీ అనంతరాజు గౌడ్, రైతుబంధు సమితి కన్వీనర్ బచ్చు రామకృష్ణ, దళిత బంధు జిల్లా డైరెక్టర్ లపంగి నరసింహ, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోటకూరి శంకర్,



లెంకలపల్లి సర్పంచ్ పాక నగేష్, బిఆర్ఎస్ మండల జనరల్ సెక్రటరీ అయితగోని వెంకటయ్య, భీమనపల్లి ఎంపిటిసి సిలువేరు విష్ణు, నామాపురం ఎంపిటిసి సరిత నగేష్,గంట కృష్ణ సాగర్, అయిత గోని పాపయ్య, అయితగోని నరసింహ, అయిత గోని వెంకటయ్య, అబ్బన గోని వెంకటయ్య, వర్కల వెంకటేష్, వరుకుప్పల వెంకటయ్య, గంట రవి, పరిపూర్ణ చారి, పాక కిరణ్, ఏర్పుల అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.



## కన్నుల పండువగా వేణుగోపాలుడి కల్యాణం

- ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే చిరుమర్తి

**నవతెలంగాణ-నార్కట్‌పల్లి**

శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి ఆలయంలో స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల భాగంగా పౌర్ణమి ఆదివారం శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి సహితు సత్య భామ రుక్మిణి కల్యాణ మహోత్సవంఅంగరంగ వైభవంగా కనుల పండుగ వేద మంత్రోచ్చరణలు, మంగళవాయిద్యాల మధ్య ఘనంగా జరిగింది.కల్యాణ మహోత్సవంలో భాగంగా స్వామివారిని నంది వాహనంపై, అమ్మవారినిపల్లకిలో ఊరేగించి కల్యాణ వేదికపై ఆసీనులను చేశారు.కల్యాణంలో భాగంగా స్వామి,అమ్మవార్లకు కంకణధారణ, యజ్ఞోపవితం, జీలకర్ర, బెల్లం, అమ్మవారికిమాంగళ్యధారణను లోక కల్యాణార్థం వేద మంత్రోచ్చరణల మధ్య భక్తులగోవిందనామస్మరణ నడుమ ఘనంగా జరిగింది. అనంతరం తలంబ్రాల ఉత్సవాలునిర్వహించారు స్వామివారికి ఆలయచైర్మెన్ కోమటిరెడ్డి మోహన్‌రెడ్డి రాజేశ్వరి దంపతులు పట్టు వస్త్రాలు తలంబ్రాలు సమర్పించారు.. కాగా వివిధ ప్రాంతాల నుంచి వేలాదిగా తరలివచ్చిన భక్తులు పట్టు వస్త్రాలు, మంగళ సూత్రాలు, తలంబ్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం ఏర్పాటుచేశారు.

**ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రత్యేక పూజలు**

శ్రీవారిజాల వేణుగోపాలస్వామి సహేతు సత్యభామ రుక్మిణి కల్యాణమహోత్సవానికి నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. కల్యాణ మహోత్సవం సందర్భంగా సీఐఆదిరెడ్డి తో కలిసి ఎస్ఐ రామకృష్ణతో పాటు పలువురు ఎస్ఐలు, పోలీసు సిబ్బంది బందోబస్తునిర్వహించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్లు గోసులభద్రాచలం, దూదిమెట్ల స్రవంతివెంకన్న, బి ఆర్ఎస్ మండల అధ్యక్షులు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అద్యక్షులు బత్తులఊషయ్య, దోసపాటివిష్ణుమూర్త తదితరులు పాల్గొన్నారు.

**వేలాది భక్తుల .. కోలాహలం**

బ్రహ్మోత్సవాలో భాగంగా ఆదివారం జరిగిన కల్యాణమహోత్సవానికి సెలవు రోజు కావడంతో 11 గంటల తర్వాత సుదూర ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు.భక్తుల సందడితో కట్టుపై కోలాహలంగా మారింది.భారీగా కార్లు ద్విచక్రవాహనాలు రావడంతో పోలీసు వారు ప్రత్యేక చొరవ చూపి మూడు ప్రాంతాల్లో పార్కింగ్ ఏర్పాటు చేశారు.ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా నార్కట్‌పల్లి ,చిట్యాల కట్టంగూరు పోలీస్‌స్టేషన్‌ల సిబ్బంది ప్రత్యేకవ్యూహంతో ట్రాఫిక్ సమస్యను కట్టడి చేశారు

## ముదిరాజులను బీసీఏకు మార్చాలి

**నవతెలంగాణ-చింతపల్లి**

ముదిరాజ్ కులస్తులని బీసీ డీ నుండి బీసీ ఏకు మార్చాలని ముదిరాజ్ మండల యువజన సంఘం మండల అధ్యక్షులు పోలేమోని చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం చింతపల్లి మండలంలోని కురుమేడు గ్రామంలో ముదిరాజ్ సంఘం సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సమావేశంలో నారమోని శీను, రాజు, మాంకాల సత్తయ్య, పోలేమోని, యాదయ్య, సత్యనారాయణ, వెంకటేశు, యట ప్రసాద్, శిరముని భాస్కర్, వనం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ యోగానంద లక్ష్మీనర్సింహాస్వామి బ్రహ్మోత్సవం

**నవతెలంగాణ-అర్వపల్లి**

మండలకేంద్రంలోని శ్రీ యోగానంద లక్ష్మీ నర్సింహాస్వామి బ్రహ్మోత్సవాలు ఆదివారం అంగరంగ వైభవంగా ప్రారంభ మయ్యా యి.స్వామివారి కల్యాణోత్సవం సంద ర్భంగా తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ ,జెడ్పీ చైర్‌పర్సన్ గుజ్జదీపిక యుగంధర్‌రావు దంపతులు పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సమర్పి



ంచారు. అంతకుముందు జెడ్పీ చైర్ పర్సన్‌కు, ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం వారిని సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మీ నర్సయ్యయాదవ్,జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ ,మాజీ ఎంపీపీ దావులమనీష, సర్పంచ్ బైరబోయిన సునీత రామలింగయ్య, ఎంపీటీసీ కనుకు పద్మ శ్రీనివాస్, దేవాలయచైర్మెన్ చిలంచర్ల విద్యాసాగర్,సరిత, బీఆర్ఎస్ జిల్లా నాయకులు మొరిశెట్టి ఉపేందర్, మండల అధ్యక్షులు గుండగాని సోమేష్‌గౌడ్,బొడ్డురామలింగయ్య, వల్లపు గంగయ్య, ఆలయ డైరెక్టర్లు కోటమర్తి మల్లయ్య పులిచెర్ల ప్రభు,పర్సాయపల్లిసర్పంచ్ పుప్పాల సోమశేఖర్,ఆలయ అర్చకులు ఆనంద్ దీక్షితులు అర్వపల్లి రాంబాబు ఆచార్యులు, పవనాచార్యులు, మాధవాచార్యులు, సాయిరాం, అర్చకులు పాల్గొన్నారు..

## కులగణనను వాయిదా వేసిన కేంద్ర ప్రభుత్వం

**నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్**

దేశవ్యాప్తంగా 2021 వ సంవత్సరంలోనే జరపాల్సిన కుల గణనను 2024 వరకు మోడీ ప్రభుత్వం వాయిదా వేసిందని జాతీయ ఎంబీసీ సంఘాల సమితి కన్వీనర్ కొండూరు సత్యనారాయణ విమర్శించారు. ఆదివారం నల్లగొండ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న బీసీ, ఎంబీసీ విధానాలకు వ్యతిరేకంగా జాతీయస్థాయి సదస్సును ఈనెల 23న హైదరాబాద్ లో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. దేశంలోని 75 కోట్ల మంది బీసీల మనో భావాలను దెబ్బ తిసే విధంగా, వారిని కించపరిచే లా కేంద్ర బడ్జెట్ ఉందని విమర్శించారు. ప్రవేశపెట్టిన బడ్జెట్లో 2 వేల కోట్లు మాత్రమే కేటాయించిన బిజెపి ప్రభుత్వ విధానాలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు. బీసీ, ఎంబీసీల సంక్షేమ కోసం బిసి మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, దేశవ్యాప్తంగా కులగనన ను వెంటనే చేపట్టాలని రాజకీయ, ఉద్యోగ రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. నిర్వహించే జాతీయ సదస్సుకు వేలాదిగా తరలివచ్చి సదస్సు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎంబీసీ జిల్లా కార్యదర్శి నాంపల్లి శ్రీనివాస్, రజక సంఘం జిల్లా అధ్యక్షులు అంజయ్య, చింతల వెంకన్న, రెబెల్లి అంజయ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## 15న శ్రీశ్రీ సంత్ సేవాలాల్ జయంతి

**నవతెలంగాణ-మిర్యాలగూడ**

సంత్ సేవాలాల్ 284 వ జయంతి వేడుకలు అయన పుట్టినరోజు అయినా ఫిబ్రవరి 15 నాడే ప్రభుత్వం అధికారికంగా ఆ రోజు ప్రభుత్వం సెలువు దినంగా ప్రకటించి జరపాలని బంజారా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మాలోత్ దశరథ్ నాయక్ కోరారు. ఆదివారం మిర్యాలగూడలో విలేకర్లతో మాట్లాడుతూ ఇంకను 10 రోజులు మాత్రమే వున్నదని అయినా నేటి వరకు నిధులు మంజూరు చేయకపోవడం భాధకరమన్నారు. ప్రభుత్వం అధికారికంగా సెలవు ప్రకటిస్తే ఉద్యోగులు ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొనే అవకాశం ఉందన్నారు.జయంతి ఉత్సవాలను రాజకీయాలకు అతీతంగా అదికారులే నిర్వహించాలని కోరారు. ఉత్సవాలలో కేవలం బంజారాలే కాకుండా అన్ని వర్గాల ప్రజలు పాల్గొనేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.కార్యక్రమంలో సీతారామ్ నాయక్, బాలాజీనాయక్, రాంచందర్ నాయక్, అంజయ్య, సైదానాయక్, కృష్ణ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ గ్రామశాఖ నూతన కమిటీ ఎన్నిక

**నవతెలంగాణ-కొండమల్లేపల్లి**

కొండమల్లేపల్లి మండల పరిధిలోని చింతకుంట్ల గ్రామపంచాయతీ పరిధిలోని డీఎం కుంట గ్రామంలో ఆదివారం బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రమావత్ దసురు నాయక్ ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన బచ్చనబోయిన యాదయ్యను గౌరవాధ్యక్షులుగా, గ్రామశాఖ అధ్యక్షునిగా గ్యార యాదయ్య, ఉపాధ్యక్షులుగా కొర్ర ప్రభాకర్, కార్యదర్శిగా అందుగుల నాగరాజు, కోశాధికారిగా అందుగుల పెద్ద ముత్యాలు, తోపాటు మరి కొంతమందిని గ్రామ కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు, ఉపాధ్యక్షులు మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించినటువంటి వారందరి కృతజ్ఞతలు తెలిపి బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి తన వంతు సహాయంగా కృషి చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటయ్య, సురేష్, వెంకటయ్య, నాగేందర్, కాశయ్య, కొండల్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




## జెడ్పీ చైర్మెన్ బండ నరేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

**నవతెలంగాణ-నార్కట్ పల్లి**

తెలంగాణ ఉద్యమ నాయకుడు,ఉమ్మడి నల్గొండ జిల్లా ఉద్యమ రథ సారది, కెసిఆర్ విధేయుడు బండ నరెందర్ రెడ్డి 56 జన్మదినం సందర్భంగా ఆదివారం నల్గొండ లోని తన నివాసంలో తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మెన్ గుత్త సుఖేందర్ రెడ్డి, నల్గొండ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి, పార్టీ నాయకులు, ఉద్యమ నాయకులు, రాష్ట్రకార్యదర్శులు, కార్యకర్తలు,వివిధ హెూదాలో వున్న ప్రజా ప్రతినిధులు, ఎంపీపీలు, సర్పంచులు, ఎంపిటీసీ లు,కౌన్సిలర్లు,కో ఆప్షన్ మెంబర్లు, జెడ్పిటిసి లు,మార్కెట్ కమిటీ చైర్మెన్లు,డైరెక్టర్లు ,ఉద్యోగ సంఘాలు,కుల సంఘాలు,విద్యార్థి సంఘ నాయకులు కేకు కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గుత్తా అమిత్ రెడ్డి, జడ్పీ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, డీఆర్ డి ఓ పిడి కాలందని, డిప్యూటీ సీఈవోకాంతమ్మ, జిల్లా గ్రంథాలయ చైర్మెన్ రేగట్టె మల్లిఖార్జున్ రెడ్డి ఎంపీపీ సూదిరెడ్డి నరెందర్ రెడ్డి, నల్గొండ మున్సిపల్ చైర్మెన్ సైది రెడ్డి, పంకజ్ యాదవ్ గారు ,నిరంజన్ వలి గారు ,మాలె శరణ్య రెడ్డి గారు,ఫరిద్ గారు , మున్సిపల్ వైస్ చైర్మెన్ అబ్బగోని రమేష్ గారు,పిల్లి రామరాజు గారు,మైనం శ్రీనివాస్ ,బక్క పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

**ఎమ్మెల్యే చిరుమర్తి శుభాకాంక్షలు**

నల్లగొండ జిల్లా పరిషత్ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి జన్మదినం సందర్భంగా నల్గొండలోని ఆయన నివాసంలో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆయన వెంట నార్కట్ పల్లి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి, చెర్వుగట్టు ఎంపిటిసి మేకల రాజిరెడ్డి ఉన్నారు.పుట్టిన రోజు సందర్భంగా తనకు శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరున కృతజ్ఞతలు అని జెడ్పి చైర్మెన్ బండ నరెందర్ రెడ్డి పేర్కొన్నారు.

**నల్లగొండ** :జిల్లా పరిషత్ చైర్మెన్ బండ నరేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక కౌన్సిలర్లు, నాయకులు కార్యకర్తల మధ్య కేకును కట్ చేసి పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి, జడ్పీ చైర్మెన్‌ను పుష్పగుచ్చాలు, శాలువాలతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు గుత్తా అమిత్ రెడ్డి జిల్లా పరిషత్ సీఈవో, ప్రేమ్ కరణ్ రెడ్డిరెడ్డి, డీఆర్‌డీఏపీడీ కాలందని డిప్యూటీ సీఈవో, కాంతమ్మ , మున్సిపల్ చైర్మెన్ మందడి సైదిరెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మెన్ రేగట్టె మల్లిఖార్జున్ రెడ్డి, నల్లగొండ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, నార్కెట్‌పల్లి ఎంపీపీ సూదిరెడ్డి నరెందర్ రెడ్డి , రాష్ట్ర నాయకులు, పంకజ్ యాదవ్ , నిరంజన్ వలి, మాలె శరణ్యరెడ్డి, ఫరిద్, కౌన్సిలర్లు పిల్లి రామరాజు యాదవ్, యమ దయాకర్ కవిత, జిల్లా నాయకులు బకరం వెంకన్న, మైనం శ్రీనివాస్, బక్క పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ హయాంలోనే గ్రామీణ దేవాలయాలకు మహర్దశ

**ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్ రెడ్డి**

**నవ తెలంగాణ-నార్కట్ పల్లి**

తెలంగాణ ప్రభుత్వ హయాంలోని గ్రామీణ దేవాలయాలకు మహర్దశ సంతరించుకుందని స్థానిక ఎంపీపీ సూది రెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు ఆదివారం మండలంలోని తొండలవాయి గ్రామంలో నూతన ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ బసిరెడ్డి ప్రభాకర్ రెడ్డితో కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతోనే గ్రామీణ దేవాలయాలు ధూప దీప నైవేద్యాలకు ప్రత్యేక నిధులు మంజూరయ్యాయని తెలిపారు శాంతియుత వాతావరణం లో గ్రామాలలో పండుగ నిర్వహించుకోవాలని సూచించారు సొంత ఖర్చుతో రూపాయలు ఐదు లక్షలతో ప్రహరీ గోడ ఆర్చ్ త్వరలోనే నిర్మిస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ బింగి కొండయ్య యాదవ్ గుడి చైర్మన్ పాండు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

**మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం పూజలు**

తొండలవాయి గ్రామంలో నూతన ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమంలో నకిరేకల్ మాజీ శాసనసభ్యులు వేముల వీరేశం పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

# పశుగ్రాసం కోసం...పల్లెలు దాటి పయనం...

- **ఎండా, వానకు అడవి చెట్లే ఆధారం**
- **యాది మరిస్తే రైతులతో వచ్చేవి చివాట్లే**
- **అడవిలోనే వంటావార్పు.. నేలే వారి పాన్పు..**
- **తరాల వారిగా అదే వాళ్ళ ప్రధాన జీవనాధారం**

**నవతెలంగాణ-మర్రిగూడ**

జనవరి మాసం మొదలైంది అంటే సరి మర్రిగూడ మండల పరిసర ప్రాంతాలో దేవరకొండ ప్రాంతం నుండి వచ్చిన గొర్రెల, ఎద్దుల మందలు గుంపులు గుంపులుగా పంట పొలాలలో ఎటు చూసినా వేల సంఖ్యలో దర్శనమిస్తాయి. ఇక్కడే నెలల తరబడి వారు పశు గ్రాసం కోసం వచ్చి తిష్ట వేస్తారు. ఇక్కడి రైతులతో మమేకమై వారితో మాట, ముచ్చటను కలుపుతూ మందలిస్తూ ఎలమంద పాటలతో కష్టాన్ని మరుస్తూ, విజిల్లతో గొర్రెలకు సిగ్నల్ ఇస్తూ సందడి చేస్తారు. ఎండ, వానలకు అడవి చెట్లే వాళ్లకు ఆధారం. నిద్రొస్తే నేలేవారికి పట్టు పాన్పు. అడవిలోనే వంట వార్పు చేసుకుంటారు. రాత్రి సమయాలలో వెలుతురు కోసం మంటలు వెలిగిస్తారు. కొంతమంది రాత్రి సమయాలల్లో మందలు ఎలాంటి ప్రమాదాల బారిన పడకుండా కాపలుగా ఉంటవా.. కొంతమంది కాసేపు నిద్రలోకి జారుకుంటారు. పంట పొలాలలో ఎరువుల కోసం మందలు పెట్టినందుకు గాను రైతుల వద్ద నుండి వారు రోజువారీ ఆహార సామాగ్రిని సమకూర్చుకుంటూ జీవనం వెళ్లపుచ్చుకుంటారు. రాత్రి సమయంలో అక్కడే నిద్రిస్తూ ఉదయం మరో ప్రాంతానికి చేరుకుంటారు. ఇలా రెండు నెలలు ఇక్కడ పరిసర ప్రాంతాలలో పశువులను, గొర్రెలను మేపుతూ ఇక్కడి నుండి మిర్యాలగూడ, హాలియా ప్రాంతాలలో వరి పంట చివరి దశకు చేరుకునేలోపు మందలతో అక్కడ ప్రత్యక్షమవుతారు. ఇలా నిత్యం వేరే వేరే ప్రాంతాలకు పశువులను మేపుకుంటూ వాళ్ల తాతల నుండి అదే వారి ప్రధాన జీవనాధారంగా ఎంచుకొని బతుకు బండిని సాగిస్తున్నారు.



**కొంతమంది రైతులతో తప్పని చివాట్లు..**

పశువుల, గొర్రెల మందలను పంట పొలాలలో మేపే సమయంలో కొంతమంది రైతులు దురుసుగా ప్రవర్తిస్తారని, కొంతమంది రైతులయితే చేయి చేసుకోని మరి సమాధానం చెబుతారని వారు వాపోతున్నారు. మందలు మనుగడ సాధించాలంటే ఇలాంటి ఇబ్బందులు ఎదుర్కొనక తప్పదని తమ అనుభవాన్ని వ్యక్తం చేస్తున్నారు. రైతులు రసాయనిక, క్రిమిసంహారక మందులు పంట పొలాలపై పిచికారి చేయటం మూలంగా అవితిని కొన్ని మూగజీవులు ప్రమాద బారినపడి మరణిస్తాయని, మరికొన్ని పొలాల వద్ద కరెంటు వైర్లకు తాకి కరెంట్ షాక్ గురై మరణిస్తాయని, ఆ నష్టం లక్షలలో ఉంటుందని, అయినా కూడా బాధను దిగముందుతూ జీవనం కొనసాగిస్తున్నామని కన్నీటి పర్యంతం అవుతున్నారు.

**ప్రసవ సమయాలలో తీవ్ర ఇబ్బందులు**



పశుగ్రాసం కోసం వివిధ ప్రాంతాలకు వెళుతున్నప్పుడు కొన్ని సమయాలలో ఒకేరోజు పదుల సంఖ్యలో ఆవుల, గొర్రెల ప్రసవాలు జరుగుతాయని, అలాంటి సమయంలో పిల్లలు నడవలేని స్థితిలో ఉంటాయని, వాటిని ఒక ప్రాంతం నుంచి ఇంకో ప్రాంతానికి చేర్చాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుందని అంటున్నారు. అలాంటి సమయంలో కొన్ని రోజుల తరబడి ఒకే ప్రదేశంలో ఉండవలసి వస్తుందని, అందులో కొంతమందిని పిల్లలకు కాపలాగా ఉంచి మిగతావారు మందులను మేపుతుంటారని పేర్కొంటున్నారు.

**తరతరాలుగా అదే వారి జీవనాధారం**

వారిది దేవరకొండ పరిసర ప్రాంతం. కొన్ని తరాలుగా అదే వారి జీవనాధారంగా జీవనాన్ని కొనసాగిస్తున్నారు. వాళ్ళ తాతల కాలం నుండి వంశపరంగా మందలను మేపుతూ జీవిస్తున్నారు. వాళ్లకు తెలిసిన వృత్తి ఇదొక్కటే అని, అదే వారి తల్లిదండ్రులు వారికి ఇచ్చిన ఆస్తి పాస్తులు అని వారు తెలుపుతున్నారు.

**మా తాతల నుండి ఇదే మా వృత్తి**

**కృష్ణయ్య (మంద కాపరి, దేవరకొండ)**



మాది కాశి రాజుపల్లి గ్రామం. దేవరకొండ తాలూకా. మా తాత ముత్తాతల నుండి ఇదే మాకు తెలిసిన వృత్తి. ఇదే మా జీవనాధారంగా కొనసాగిస్తున్నాం. మా తల్లిదండ్రుల నుండి ఇదే మాకు దక్కిన ఆస్తి. ఇప్పుడున్న పరిస్థితులను బట్టి చూస్తే రాబోయే తరాలలో ఇవి కొనసాగడం కష్టం. మాతోనే ఈ వృత్తి అంతరించిపోతుంది.

**ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలి**

**వెంకటయ్య(మంద కాపరి, గుమ్మడం, పీఏ.పల్లి)**



మందల మేపే సమయంలో కొన్ని పశువులు అనారోగ్య సమస్యలతో, మరికొన్ని పంట పొలాలపై క్రిమిసంహారక మందుల ప్రభావం వలన, కొన్ని ఇతరత్రా కారణాలతో మరణిస్తాయి. ఆ నష్టం లక్షలలో ఉంటుంది. ప్రభుత్వం సరైన సమయంలో స్పందించి ఆర్థికంగా ఆదుకుంటే మాకు ఎంతో కొంత ఆదాయం సమకూరుతుంది.

## తాటిచెట్టు నుండి జారిపడిన వ్యక్తి గాయాలు

**నవతెలంగాణ-చిట్యాల**



చిట్యాల మండలం గుండ్రాంపెల్లి గ్రామానికి చెందిన అంతటి శివలింగం తండ్రి రాములు గుండ్రంపల్లి గ్రామంలో రోజువారి వృత్తిలో భాగంగా ఆదివారం సాయంత్రం ఐదు గంటలకు తాడు ఎక్కుతున్న సమయంలో కాలుజారి ప్రమాదవశాత్తు కాలుజారి కిందపడి తీవ్ర గాయాలైన గీతా కార్మికుని తక్షణమే గుండ్రంపల్లి లో గల యశోద హాస్పిటల్ వారి ఆంబులెన్స్ సహకారంతో చౌటుప్పల్ గవర్నమెంట్ హాస్పిటల్ చికిత్స నిమిత్తం గ్రామస్తుల సహకారంతో తరలించారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**నవతెలంగాణ-డిండి**



డిండి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2003-2004 పదవ తరగతికి చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆనాటి ఉపాధ్యాయులు కృష్ణారెడ్డి, జంగారెడ్డి, చంద్రమౌళి, శేఖర్ రెడ్డి, శేషాచారి, వినయ్ కుమార్, వెంకటేశ్వర్ల ను విద్యార్థులు ఘనంగా సన్మానించి, మెమొంటూలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు తమ అనుభూతులను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంవత్సరం పదవ తరగతికి చెందిన 72 మంది విద్యార్థులకు గాను 40 మంది హాజరయ్యారు. వారిలో విజయ్ ,ప్రసాద్, శ్రీనివాస్, ఆరీఫ్, వినోద్, వంశీ వర్ధన్, ,ప్రశాంత్, సంజీవరెడ్డి, రజినీకాంత్, శంకర్, గాన్సీరాం విమల, నిర్మల, గీత, లావణ్య, జ్యోతి, సైదమ్మ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సంత్ రవిదాస్ జయంతి

**నవతెలంగాణ-చిట్యాలటౌన్**

బీజేపీ ఎస్సీ మోర్చా శాఖ, సమగర మోచి కుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం చిట్యాల పట్టణంలో సంత్ రవిదాస్ 646వ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కన్నెబోయిన మహాలింగం, పల్లపు బుద్ధుడు, మాస శ్రీను, కూరేళ్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## అంశాల స్వామి కుటుంబానికి పరామర్శ

**నవతెలంగాణ-మర్రిగూడ**

ఇటీవల మరణించిన మర్రిగూడ మండలం శివన్నగూడ గ్రామానికి చెందిన ఫ్లోరోసిస్ ఉద్యమకారుడు అంశాల స్వామి కుటుంబ సభ్యులను నల్లగొండ జిల్లా డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ ఆదివారం వారి నివాసానికి వెళ్లి స్వామి తల్లిదండ్రులను ఓదార్చి మనోధైర్యాన్ని కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగవైకల్యాన్ని లెక్కచేయకుండా మనోధైర్యంతో స్వామి చేసిన ఉద్యమ పోరాటంతోనే ఈనాడు నల్లగొండ జిల్లాకు కృష్ణా జలాలు అందాయని గుర్తు చేశారు.స్వామి చేసిన ఉద్యమ పోరాటం సామాన్యమైనది కాదని చరిత్రలో తన పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు.భవిష్యత్తులో వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా తోడుగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఆయన 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని స్వామి తల్లిదండ్రులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మర్రిగూడ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు సిరిపంగి శ్రీనివాస్, ఓబిసి కోఆర్డినేటర్ టిపిసిసి ముద్దం నరసింహ గౌడ్, శివన్నగూడ గ్రామ శాఖ అధ్యక్షులు డాక్టరు యాదగిరి, తదితరులు, పాల్గొన్నారు.